Published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తెలంగాణ రైజింగ్-2047కు కేంద్రం సహకారం అవసరం: సీఎం రేవంత్

2

కడప KADAPA

సంపుటి:01 | సంచిక:177 | ఆదివారం | మే 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.177 | Sunday | 25 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు

## టెక్నాలజీ అభివృద్ధికి ఏపీ మార్గం డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఏపీ
## 2047 నాటికి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
## మోదీ ధీరత్వం, అద్భుత నాయకత్వంతో ఆపరేషన్ సింధూర్ విజయం
## -నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు
## ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు బ్లూప్రింట్ ప్రజంటేషన్... ఇతర రాష్ట్రాలకు నమూనా అని ప్రశంసించిన ప్రధాని


ఢిల్లీ:- స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేద రికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేం దుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండవ, మూడవ శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. 3వ స్థానానికి భారత ఆర్థిక వ్యవస్థ భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు.



ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్దిని ఏపీ ప్రభుత్వం డిజిటల్గా ట్రాక్ చేస్తోందన్నార. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభి వృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు గుడ్ న్యూస్. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా వచ్చేశాయి.

చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23నే కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు భారతదేశంలో ప్రవేశిస్తాయి. అయితే 1918లో అత్యంత వేగంగా మే 11న కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18 నాటికి ప్రారంభమయ్యాయి. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9న కేరళలోకి ప్రవేశించాయి.

మిగతా 2లో

# వైయస్ జగన్ ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీశారు



- కనీసం దానికి సమాధానం చెప్పుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉంది
- హామీల అమలుపై తక్షణం క్యాలెండర్ను ప్రకటించాలి

శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ డిమాండ్

- రాష్ట్రంలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి
- ప్రభుత్వ మోసాన్ని ఎత్తి చూపేందుకే జూన్ 4న వెన్నుపోటుదినం
- కనీసం ఉపాధి కూలీలకు రెండు నెలలుగా వేతనాల చెల్లింపులు లేవు
- రైతులను ఆదుకునే చర్యలు కనిపించడం లేదు

-శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,విజయనగరం:

ప్రతిపక్ష నాయకుడుగా ప్రజల తరుపున కూటమి ప్రభుత్వాన్ని వైయస్ జగన్ నిలదీస్తే, కనీసం దానిపై సమాధానం చెప్పే స్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయనగరం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏడాది కాలంలో హామీల అమలును అటకెక్కించిన ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకనేందుకు ప్రశ్నించిన వైయస్ జగన్పై వ్యక్తిగత విమర్శల దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో



# పరువు నష్టం కేసు.. రాహుల్ గాంధీకి నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ

న్యూఢిల్లీ: ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి జార్ఖండ్లోని చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యేల కోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జూన్ 26న ఆయన కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నాయకుడు ప్రతాప్ కటియార్ పరువు నష్టం పిటిషన్ వేశారు.రాహుల్ గాంధీ తన ప్రసంగంలో హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బిజెపి అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని చేసిన వ్యాఖ్యలు బిజెపి సభ్యులకు పరువు నష్టం కలిగించేలా ఉందని కటియార్ జులై 9, 2018న చైబాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. అయితే, జార్ఖండ్ హైకోర్టు సూచన మేరకు, పరువు నష్టం కేసును ఫిబ్రవరి 2020లో రాంచీలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. చివరికి ఈ కేసును చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు తిరిగి పంపించారు. దీంతో పిటిషన్ ను పరిగణలోకి తీసుకున్న మేజిస్ట్రేట్.. రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు.

# జగన్ కు కౌంటర్ ఇచ్చినట్టుగా జరుగుతున్న ప్రచారంపై విజయసాయిరెడ్డి స్పందన



2

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఏ లక్ష్యం కష్టం కాదు: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని, అసాధ్యమనేది ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దిల్లీ లో జరిగింది. అభివృద్ధి వేగం మరింత పెరగాల్సిన అవసరం ఉంద ని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 2027నాటికి వికసిత్ భారత్గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్తో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని నినదించారు.

ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్ గురించి చర్చించారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆవిష్కరణ, స్థిరత్వం అనేది నగరాల అభివృద్ధికి చోదక శక్తులుగా ఉండాలని సూచించారు. రాష్ట్రా లు ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక గమ్య స్థానాన్ని అభివృద్ధి చేసుకోవాలని మోదీ నిర్దేశించారు.

అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఒక రాష్ట్రం- ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, యోగి ఆదిత్యనాథ్, సుఖ్వీందర్ సింగ్ సుక్కూ, ఎంకే స్టాలిన్, హేమంత్ సోరన్ సహా పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు హాజరయ్యారు. అలాగే, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్తో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ వడ్డీలో మార్పు లేదు.. గత ఏడాదిలాగే 8.25 శాతం కొనసాగింపు

న్యూఢిల్లీ: ఈపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఈపీఎఫ్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీ రేటును 8.25 శాతంగా నిర్ణయిస్తూ ప్రకటన విడుదల చేసింది. కొన్ని రోజుల క్రితం ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చేసిన సిఫార్సును కేంద్రం యథాతథంగా ఆమోదించింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా చందాదారులకు ఇదే స్థాయిలో 8.25 శాతం వడ్డీని ఈపీఎఫ్ఓ అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కూడా అదే వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించడంతో, సుమారు 7 కోట్ల మంది ఈపీఎఫ్ చందాదారులకు లబ్ధి చేకూ రనుంది. కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేటును అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, త్వరలోనే ఈ వడ్డీ మొత్తాన్ని చందాదారుల ఖాతాల్లో జమ చేసేందుకు ఈపీఎఫ్ఓ చర్యలు తీసుకోనుంది.తమ పీఎఫ్ ఖాతాలో వడ్డీ జమ అయిందో లేదో తెలుసుకోవడానికి, అలాగే ఖాతాలోని నిల్వ వివరాలను చూసుకోవడానికి చందాదారులకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి.

మిగతా 2లో

ప్రజాభూమి

## తెలంగాణ రైజింగ్-2047కు కేంద్రం సహకారం అవసరం: సీఎం రేవంత్

న్యూఢిల్లీ:వికసిత్ భారత్ కు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్ 2047' అనే నినాదంతో మా రాష్ట్ర కార్యచరణ పథకాన్ని సమర్పిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన సీఎం.. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్డు మ్యాప్ ప్రతిబింబం అన్నారు. ఇంత సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు.దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం అని అందుకే మా ప్రభుత్వం మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచే పథకాలను రూపొందించామన్నారు.

# సంపాదకీయం

## బాలీవుడ్ పై లుక్కేద్దాం!




ముంబై..భారతదేశ ఆర్థిక జధాని..అత్యంత సంపన్నులు..సామాన్య మానవులు వందలు..వేల సంఖ్యలో జీవించే మహానగరం..!బాలీవుడ్ స్టార్స్..వ్యాపార దిగ్గజాలు..బడా బడా పారిశ్రామికవేత్తలు..సాఫ్ట్ వేర్ దిగ్గజాలు..దేశ గమనాన్ని శాసించగలిగేరాజకీయ ప్రముఖులు.. ఇలా ఎందరికో ఆలవాలమైన ప్రపంచ ప్రసిద్ధ నగరం..!మిగిలిన అనేక విశేషాలతో పాటు బాలీవుడ్ సినిమా కివేదిక ఈ ముంబై..ఈ మహానగరం ప్రసిద్ధి గాంచడానికి హిందీ సినిమా పరిశ్రమ కూడా పెద్ద కారణం..అలాంటి బాలీవుడ్ ఇప్పుడు పూర్తిగా కొన్ని శక్తులు..ఒకరకంగా మాఫియా చేతుల్లో నడుస్తోంది.కొన్ని తీవ్రవాద సంస్థలు బొంబాయి చిత్ర పరిశ్రమను శాసిస్తున్న భయంకర పరిస్థితులు నడుస్తున్నాయి.సినిమాలకు ఆయా సంస్థలు పెట్టుబడులు పెట్టడం..కథ నుంచి ప్రతి విషయంలో వాటి ప్రమేయం ఉండడం మామూలు సంగతే.అలాగే బాలీవుడ్ ప్రముఖుల నుంచి ఉద్దేశ పూర్వకంగానో.. బలవంతంగానో కొన్ని సంస్థలకు.. అందునా నిషేధిత సంస్థలకు ముడుపులు అందుతుండడం సాధారణ విషయం..!అలాంటి ముంబై గురించి ఇక్కడ కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుందాం...పన్ను ఎగవేతలుముంబై నగరం నల్ల ధనం సృష్టిలో అగ్రగామి..పన్ను ఎగవేతకు మార్గాల అన్వేషణలో ఈ నగరానికి చెందిన చిన్న వ్యాపారి నుంచి బడా పారిశ్రామికవేత్తవరకు అందరివీ అందె వేసిన చేతులే..!ఇది వందల కోట్ల రూపాయల్లో ఉంటుందంటే నోళ్ళు వెళ్ల బెట్టాల్సిన పనిలేదు..ఎందుకంటే వారికి ఇది సాధారణ విషయం!పాకిస్తాన్ పర్యటనలుమన బాలీవుడ్ ప్రముఖులు ఎందరికో పాకిస్తాన్..బంగ్లాదేశ్ లో రాజకీయ నాయకులు..సినీ పెద్దలతోసన్నిహిత సంబంధాలు ఉన్నాయి.వాటిని పురస్కరించుకుని వారు పాకిస్తాన్..బంగ్లాదేశ్ తో పాటు టర్కీ వంటి దేశాలకు పర్యటనలు చేస్తుంటారు.వారికి వీసాలు క్షణాల్లో జారీ అయిపోతుంటాయి.!సంప్రదాయాలపై యుద్ధంకొన్ని సంస్థల ప్రమేయంతో తీసే సినిమాల్లో మన సనాతన సంప్రదాయాలను హేళన చెయ్యడం..వాటికి వ్యతిరేకంగా సన్నివేశాలు చొప్పించడం షరామామూలే!ఇదంతా జీహాదీల అజమాయిషీలో నడుస్తుంది.విష సంస్కృతులుపనిలో పనిగా విష సంస్కృతులు కొన్ని గొప్పవన్నట్టు జొప్పించడం..వాటి గురించి యువతలో చాప కింద నీరులా ప్రచారం చెయ్యడం పరిపాటి..అలాంటి వాటిలో స్వలింగ సంపర్కం..ఇద్దరు స్త్రీలు లేదా పురుషులు పెళ్లి చేసుకోవడం..సహజీవనం చెయ్యడం వంటి దూస్సంప్రదాయాలను చూపించడం ఇక్కడ మామూలు విషయం...!విలన్లే హీరోలుసమాజానికి కీడు చేసే...దేశాన్ని విచ్ఛిన్నం చేసే కొందరు వ్యక్తులను హీరోలుగా చేసి సినిమాలు తియ్యడం బాలీవుడ్ లో చాలాకాలం నుంచి జరుగుతున్న విషయం..ఇప్పుడది చాలా మామూలైపోయింది.సైనికులు దుర్మార్గుల్లా..అదే సమయంలో మన జవాన్లు..ఇతర అధికారులు..నిజాయితీ గల వ్యక్తులను దుర్మార్గులుగా చిత్రీకరించడం.. వారి అరాచకాల కారణంగా ఎన్నో కుటుంబాలు నాశనమై పోయినట్టు గోరంతలు కొండంతలు చేసి చూపించడం బాలీవుడ్లో నిత్యకృత్యం!విదేశాల్లో ఆస్తులుముంబై ప్రముఖులకు దుబాయ్..స్విట్జర్లాండ్..సింగపూర్ వంటి దేశాల్లో కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి.అవి వారుగా కొనుక్కున్నవి..లేదా ముడుపులుగా ముట్టినవి..ఇలాంటి దురంతాలు..దురాగతాలపై ప్రభుత్వాల ఆధ్వర్యంలోని నిఘా సంస్థలు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.ఇవేవీ ఆయా సంస్థలకు తెలియనివి కావు.ప్రభుత్వంలోని పెద్దల నుంచి ఒత్తిళ్లు..సరైన సమయంలో ఆదేశాలు లేకపోవడం..చర్యలు తీసుకున్న నిజాయితీ అధికారులకు బదలీ బహుమానాలు..సమాచారం చేరవేతలు..ఇంకా ఇంకా ఎన్నెన్నో అకృత్యాలు..ఇలా అయితే ఈ దేశం బాగుపడేదెన్నడు..మన యువత పెడదారి పట్టకుండా ఆపేదెలా..!?

-సురేష్ కుమార్ ఇ
జర్నలిస్ట్
948546286

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి

గతేడాది మే 30న, 2023లో జూన్ 8, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణం

దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్ణాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది.భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఉత్తరాది రాష్ట్రాల అంచనా

మే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝార్ఖండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది.

మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఈపీఎఫ్ వడ్డీలో మార్పు లేదు..

మొదటిపేజీ తరువాయి

ఉమాంగ్ యాప్ ద్వారా: మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో ఉమాంగ్ యాప్‌లోకి లాగిన్ అయిన తర్వాత, ఈపీఎఫ్ఓ సేవల విభాగానికి వెళ్లాలి. అక్కడ మీ యూఏఎన్, ఓటీపీని నమోదు చేయడం ద్వారా మీ ఖాతా బ్యాలెన్స్, పాస్‌బుక్ వివరాలను పొందవచ్చు. ఈపీఎఫ్ఓ పోర్టల్ ద్వారా: www.epfindia.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, మీ యూఏఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వాలి. అనంతరం 'మెంబర్ పాస్‌బుక్' ఆప్షన్‌ను ఎంచుకుని మీ ఖాతా వివరాలను చూసుకోవచ్చు.మిస్డ్ కాల్ ద్వారా: మీ ఈపీఎఫ్ ఖాతాతో అనుసంధానించబడిన మొబైల్ నంబర్ నుంచి 99660 44425 అనే నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చు. కాల్ చేసిన వెంటనే అది ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవుతుంది. కొద్దిసేపటి తర్వాత మీ మొబైల్‌కు ఎస్సెమ్మెస్ రూపంలో బ్యాలెన్స్ వివరాలు అందుతాయి.

ఎస్సెమ్మెస్ ద్వారా: మీ యూఏఎన్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ నుంచి 77382 99899 నంబర్‌కు "EPFOHO UAN TEL" (తెలుగులో సమాచారం కోసం TEL అని టైప్ చేయాలి) అని సందేశం పంపడం ద్వారా కూడా మీ పీఎఫ్ ఖాతాలోని నిల్వ వివరాలను పొందవచ్చు.

## జగన్ కు కౌంటర్ ఇచ్చినట్టుగా జరుగుతున్న ప్రచారంపై విజయసాయిరెడ్డి స్పందన

మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేరుతో సోషల్ మీడియాలో ఓ పత్రికా ప్రకటన వైరల్ కావడం కలకలం రేపింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్‌గా విజయసాయిరెడ్డి ఈ ప్రకటన విడుదల చేశారంటూ ప్రచారం జరిగింది. అయితే, ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఆ ప్రకటన తాను విడుదల చేయలేదని విజయసాయిరెడ్డి స్వయంగా స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఓ ప్రకటన విడుదల చేశారు.విజయసాయిరెడ్డికి, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సీటును చంద్రబాబు నాయుడుకు అమ్ముకున్నారని రెండు రోజుల క్రితం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో, జగన్ వ్యాఖ్యలకు విజయసాయిరెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చినట్లు ఓ పత్రికా ప్రకటన సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. "నేను మారను, నా వ్యక్తిత్వం ఎప్పటికీ స్థిరంగా ఉంటుంది. అధికారం వచ్చాక నువ్వే మారావు" అంటూ జగన్‌పై విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు ఆ నకిలీ ప్రకటనలో ఉంది. అంతేకాకుండా, "వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. నేను ఎక్కడా లొంగలేదు, ప్రలోభాలకు ఆశపడలేదు" అని విజయసాయిరెడ్డి అన్నట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రకటనపై విజయసాయిరెడ్డి ఈరోజు స్పందించారు. తన పేరు మీద సర్క్యులేట్ అవుతున్న పత్రికా ప్రకటన విషయం మీడియాలోని కొందరు మిత్రుల ద్వారా తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. "ఆ ప్రకటన నాది కాదు. నేను చేసిన, చేయబోయే పత్రికా ప్రకటనలు నా అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా మాత్రమే వెలువడతాయి. గమనించగలరు" అని విజయసాయిరెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు

మొదటిపేజీ తరువాయి

ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకొచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 MSME పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని సీఎం వివరించారు. టెక్నాలజీ అభివృద్ధికి ఏపీ మార్గంరాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నన్సులో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుం బానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్ బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఎఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయ పడ్డారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని అన్నారు. జీడీపీ, పాపులేషన్ మేనేజ్మెంట్, టెక్నాలజీ చర్చరాష్ట్రాభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసొచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని అన్నారు. డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఏపీ ఆదర్శంస్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహదపడేలా ఆదర్శంగా నిలుస్తుందని సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు.సంక్షోభ సమయంలో ధైర్యంగా నిలిచారుఏప్రిల్ 22న ఫహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు, సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా.. నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు. సీఎం చంద్రబాబు బ్లూ ప్రింట్‌పై పీఎం ప్రశంసలు నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలను అధ్యయనం చేయాలని, సీఎం చంద్రబాబు రూపొందించిన ప్రణాళిక ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.

# వైయస్ జగన్ ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీశారు

మొదటిపేజీ తరువాయి

తక్షణం ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించేందుకే జూన్ 4న వెన్నుపోటుదినంను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా అనుసరిస్తున్న విధానాలపై మీడియా ముఖంగా ప్రతిపక్షనేత వైయ స్ జగన్ పలు ప్రశ్నలు సంధించారు. ఆ ప్రశ్నలపై తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు ఎవరూ సూటిగా జవాబు చెప్పే ప్రయత్నం కూడా చేయలేదు. అప్పులపై కూటమి నేతలు చెప్పిన అబద్దాలు, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, వైయస్‌ఆర్‌సీపీ నేతలు, సోషల్ మీడియా యాక్టివీస్ట్‌లపై తప్పుడు కేసులు, బేతాళకథలు మాదిరిగా సృష్టించిన మద్యం స్కామ్‌లపై కూడా వైయస్ జగన్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. వాటిపై ఏ ఒక్క నాయకుడు కూడా తమ వద్ద ఉన్న ఆధారాలతో మాట్లాడలేదు. దీనికి బదులుగా కూటమి పార్టీల నేతలు అభ్యంతరకర వ్యాఖ్యలతో వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. - ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచారుఈ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తోంది. హామీల అమలు జాడే లేదు. జూన్ నాలుగో తేదీన వెన్నుపోటు దినంగా ప్రకటించి వైయస్‌ఆర్‌సీపీ నేతృత్వంలో ప్రజలతో కలిసి నిరసనలు తెలియచేయబోతున్నాం. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోవడంతోనే ఈ నిరసనను చేపడుతున్నాం. రాష్ట్రంలో ఎక్కడా శాంతిభద్రతలు లేవు. రాష్ట్రానికి భారీగా నిధుల వరదను తీసుకువస్తున్నాం, ఉపాధి హామీ నిధులను తీసుకువస్తున్నాం అని ప్రకటించారు. దేశ చరిత్రలోనే జరగని విధంగా ఏప్రిల్, మే నెలలకు సంబంధించి కూలీలకు వేతనాలను కూడా చెల్లించడం లేదు. ఈ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారు? ప్రజల గురించి ఈ ప్రభుత్వం కనీసం ఆలోచించడం లేదు. కూలీలకు చెల్లించేది రూ.800 కోట్లు వరకు ఉంటుంది. ఏడాదిలో దాదాపు రూ.1.40 లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చారు. దానిలోంచి కూలీలకు వేతనాలను కూడా చెల్లించలేరా? తరువాత కేంద్రం నిధుల నుంచి రీయింబర్స్ చేసుకోలేరా? సంపద సృష్టించడం తెలుసు అన్న పాలకులకు, వీధుల్లో పేరుకుపోయిన చెత్తను కూడా తొలగించే పరిస్తితి లేదు. ఇలా ఉంది చంద్రబాబు పాలన. - రైతులు అల్లాడిపోతున్నారు రైతులకు కూడా ఈ పాలనలో మేలు జరగ లేదు. పండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేవు. తడిచిన ధాన్యంను కొనుగోలు చేసే వారు లేరు. పొగాకు రైతు పరిస్థితి దారుణంగా మారింది. పొగాకు, మిర్చి, ధాన్యం, టామాటా, మామిడి ఇలా ఏ పంటకూ సరైన మద్దతుధర లేక రైతుల అల్లాడిపోతున్నారు. కొత్త పెన్షన్ల విషయంలో కూడా ఎక్కడా స్పష్టత లేదు. విశాఖలో కొన్ని కంపెనీలకు రూపాయి కంటే తక్కువకే వేల కోట్ల రూపాయల విలవైన భూములను కట్టబెట్టారు. లులూ వంటి సంస్థలకు కారుచౌకగా ఖరీదైన భూములను అప్పచెప్పడం దోపిడీ కాదా? అస్తవ్యస్త పాలనతో దోపిడీకి దిగారు. - మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ...విజయనగరంలో ఉగ్రలింకులపై పోలీస్ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాం. ఇలాంటి భయాందోళనకర పరిస్థితులు ఏర్పడకూడదని కోరుకుంటున్నాం. ఈ ప్రాంతంలో ఎక్కడా మతపరమైన విద్వేషాలు లేవు. వేర్వేరు మతాల పండుగలను అందరూ కలిసి చేసుకోవడం ఇక్కడ ఆనవాయితీ

# విశాఖలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

**-అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించడం గర్వకారణం**

**- యోగాంధ్ర కార్యక్రమంలో హెూం మంత్రి అనిత.**





ప్రజాభూమి విశాఖ ప్రతినిధి

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖలో భారీ స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విశాఖ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనిత,జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,అధికారులు పాల్గొన్నారు. హెూంమంత్రి అనిత మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మన విశాఖలో నిర్వహించడం గర్వకారణం అన్నారు. యోగం అనేది శరీరానికి మాత్రమే కాకుండా మనస్సుకు కూడా ఆరోగ్యాన్ని ఇస్తుందని, యోగా మన జీవన విధానంలో భాగం కావాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి నేతలు ఎంతో ఎనర్జిటిక్‌గా ఉండటానికి యోగానే కారణం అని అన్నారు. ప్రజలు ప్రతిరోజూ కనీసం ఒక గంట యోగానికి సమయం కేటాయిస్తే, రోజంతా ఉత్సహంగా గడిపేందుకు వీలు ఉంటుందని చెప్పారు.జూన్ 21న జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరు కానున్నారని హెూం మంత్రి అనిత తెలిపారు.

# ఎన్టీఆర్ జయంతిని తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలి

**ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తా...తెలుగు శక్తి పంథా మారుస్తా**

**27న బొబ్బిలిపులి ఆడియో విడుదల**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే.. తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారు- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ఎన్టీఆర్ జయంతిని "తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా" ప్రకటించాలని, ప్రభుత్వం పరంగా దీనిని నిర్వహించాలని, దీనిపై ప్రభుత్వం సోమవారం లోగా జీఓ విడుదల చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ జిల్లా మహానాడులోను దీనిపై తీర్మానం చేయలేదన్నారు. ఈ ఏడాది అయినా ప్రకటించాలని బి.వి.రామ్ కోరారు. ఇది తెలుగు ప్రజల అందరి కోరికని తెలిపారు. శనివారం హెూటల్ మేఘాలయ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎన్టీఆర్ వీరాభిమానినని, అదేవిధంగా చంద్రబాబు అంటే కూడా తనకు గౌరవం ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే, తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారన్నారు.ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తాను, తన పంథా మారుస్తానని, కొత్త బి.వి.రామ్ ని ఇకపై చూస్తారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఉంటుందన్నారు.1982లో తెలుగు వారిని మద్రాసీ అని, ఇడ్లీ సాంబార్.అనిహేళనచేసేవారన్నారు. అది చూసి భరించలేక ఎన్టీర్ పార్టీ పెట్టి మాకు తెలుగుజాతి ఉంది , ప్రత్యేక రాష్ట్రం ఉందని ఇందిరాగాంధీ ని ఎదిరించి తెలుగువారి పౌరుషాన్ని అనాడే చాటారు. ఇప్పటికీ ఆయన్ని పార్టీలకు అతీతంగా గౌరవిస్తారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆత్మగౌరవ దినోత్సవం పాటిస్తే తెలుగువారి గౌరవం మరింత పెంచినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల ఈనెల 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల ఉదయం 9 గంటలకు ఉంటుందని, ఈ సందర్భంగా ప్రకటించారు. అన్యాయాన్ని సహించడు, అక్రమాలను ఒప్పుకోడు, ఎదుటి వారు ఎవరైనా ప్రశ్నిస్తూ ముందుకు కదులుతానని బి.వి.రామ్ ప్రకటించారు. ప్రజా ప్రగతి కొరకే నా ఈ పోరాటం, వంద మంది దాడి తో బి.వి.రామ్ ని హతమార్చారు. ఈ కొత్త బి.వి.రామ్ ప్రజలకు అన్నగా, తమ్ముడి, ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా, మానవుడిగా "బొబ్బిలిపులి" ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

# జర్నలిస్టుల పిల్లల ఫీజుకు వాసుపల్లి రూ.10,000సాయం

**మీడియాకిచ్చిన హామీలు అమలు చేయాలి.. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




మైనార్టీ వర్గానికి చెందిన ప్రజా ఫోకస్ రిపోర్టర్ భాష కుమార్తె కళాశాల ఫీజు నిమిత్తం రూ.5000లు, మరొక ప్రముఖ జర్నలిస్టుకి రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సహాయం అందజేశారు. ఆశీలమెట్ట దక్షణ వైసిపి పార్టీ కార్యాలయంలో సొంత నిధులతో రూ.10,000ల మొత్తాన్ని ఆర్థిక సాయం చేశారు. జర్నలిస్టుల కోసం వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలు పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్తగా పిల్లల ఉన్నత చదువులు అభ్యసించాలని వారి విద్య కోసం తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వారికి కనీసం అక్రిడేషన్ లాంటి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాత్రికేయులకు ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వాసుపల్లి కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ 39 వ వార్డు అధ్యక్షులు ముజుబ్ ఖాన్, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినముషిడివాడ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

శ్రీ సాయి దేదీప్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ శ్రీ ముమ్మన దేముడు గారు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు,బహుమతులు ప్రధానం చేశారు,కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సదాశివుని రవితేజ ఒక వ్యాపారవేత్త అయినను సమాజానికి ఏదో ఒక రూపంలో సేవ చేయాలనే ఉద్దేశంతో.బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరాలనే తపనతో ఈ ట్రస్టును నెలకొల్పారని,భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని,దానికి అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు,సింహాద్రి అప్పన్న స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా రవితేజపై ఉండాలని ఆకాంక్షించారు,తమ మొదటి కార్యక్రమానికి ప్రాంగణాన్ని ఇచ్చిన దేదీప్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సింహాద్రికు ట్రస్టు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎస్ ఎస్ ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు ఫౌండేషన్ ఫౌండర్ సదాశివుని రవితేజ,సమాజహిత ఎడిటర్ శ్రీ నరసింహం,కంచిబోయిన వెంకట సంతోష్,సాయి దేదీప్య స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు,తల్లి తండ్రులు పాల్గొన్నారు.







# పాత్రికేయులు యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలి- ప్రజలకు యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి

**- జర్నలిస్టుల థీమ్ యోగాకు విశేష స్పందన**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



వినూత్న కథనాలు, సంచలన వార్తలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పాత్రికేయులకు నిత్యనూతన ఆలోచనా శక్తిని అందించే యోగాను జీవనమార్గంగా పాత్రికేయులు ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద కలెక్టర్ లక్ష్మీశ థీమ్ ఆధారిత యోగాభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాసోత్సవాల నాలుగోరోజు, థీమ్ యోగా మొదటి రోజున కలెక్టర్ లక్ష్మీశ జర్నలిస్టులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తిగత జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, డెడ్‌లైన్ల ఒత్తిడి వాతావరణంలో పనిచేయాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని అందించే పాత్రికేయులు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని. ఇదేవిధంగా జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా ఈ నెల 24, 25వ తేదీల్లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలను ప్రజలకు గొంతుగా.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ప్రారంభించామని.. మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్–హెూంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల ప్రజాభాగస్వామ్యంతో జూన్ 20 వరకు నిర్వహిస్తామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని వివరించారు.

**మన ఘన వారసత్వ సంపద యోగా:**

యోగా భారతీయ ఘన వారసత్వ సంపద అని.. నేడు యోగాను 70కు పైగా దేశాల్లో ఆచరిస్తున్నారని, ఇంతటి విశిష్టత కలిగిన యోగాపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించి, యోగాలో ప్రవేశించి ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేలా మీడియా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ కోరారు. యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వ్యక్తిగత, గ్రూపు కేటగిరీల్లో ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, యోగా పెయింటింగ్, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, వీటిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామతేహి, యోగా ట్రైనర్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ అవయవాలతో విభిన్న ప్రతిభావంతుల్లో మానసిక ధైర్యం

**- ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:




ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే శక్తి చేకూరుతుందని.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఎన్‌టీఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా. బసవేశ్వరరావు తెలిపారు.సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల పాల్గొన్నారు.

# త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు**

**కడప మహానాడు విజయంతం చేద్దాం : మంత్రి సవిత**

ప్రజాభుమి ప్రతినిధి, పుట్టపర్తి



టీడీపీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. దేశంలో ఏ పార్టీకీ లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమన్నారు. కన్నబిడ్డల మాదిరిగా కార్యకర్తలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కాపాడుకుంటున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. పేద కార్యకర్తల పిల్లల చదువులకు పార్టీ అధిష్టానం అండగా నిలుస్తోందన్నారు.

**రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం...**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ జోరుగా సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరో కొద్ది నెలల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమలో ప్రాజెక్టులన్నీ నీటితో నింపుకోవోచ్చునన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయితే రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. సీఎం చంద్రబాబు రాకతో, రాయలసీమలో పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయానికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ**

గడిచిన ఎన్నికల్లో కూటమి విజయంలో కార్యకర్తల కృషి మరువలేనిదని మంత్రి సవిత కొనియాడారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని, ఇప్పటికే ఈ దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపైనా బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తల పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించి మహానాడు విజయవంతానికి జిల్లా టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రులు ఎన్. కృష్ణప్ప, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, నాయకులు పరిటాల శ్రీరామ్, జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు మినీ మహానాడు ప్రారంభం సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ జెండాను మంత్రి సవిత ఆవిష్కరించారు.


# నేడే మీడియా ప్రతిభా పురస్కారాలు

**40 మంది జర్నలిస్ట్ పిల్లలు కు అవార్డ్స్ ప్రధానము..**

**121 మంది కి ఉపకార వేతనాలు**

**దేశ,విదేశీ కళాకారులతో""" కళా సంబరం"""**

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



వైజాగ్ మీడియా అవార్డ్స్, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఆదివారం జర్నలిస్టుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామని నిర్వాహక కమిటీ చైర్మన్ గంట్ల శ్రీను బాబు, చీఫ్ ఆర్గనైజర్ ఆర్. నాగరాజు పట్నాయక్,పేర్కొన్నారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సిరిపురం వి.ఎం..ఆర్. డి.ఏ చిల్డ్రన్స్ ఎరినాలో జరిగే ఈ కార్యక్రమంలో ఎంబీఏ,ఎం. బి. బి. ఎస్, ఎం. ఎల్, బి.ఎల్. నర్సింగ్, ఇంజనీరింగ్ చదువుతున్న 33 మందికి,బాస్కెట్ బాల్,ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్, డాన్స్, మ్యూజిక్ వంటి విభాగాల్లో మరో పదిమంది జర్నలిస్టుల పిల్లలకు కలిపి మొత్తం 40 మందికి ఈ ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎల్. కె. జి నుంచి ఇంటర్ వరకు, డిగ్రీ కలుపు కొని అత్యధిక మార్కులు సంపాదించిన 121 మంది జర్నలిస్ట్ పిల్లలకు స్కాలర్ షిఫ్ లు అందిస్తున్నామని వీరు తెలిపారు. ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు, ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ సహకారంతో శ్రీలంక కొలంబో,ఇండియాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంతర్జాతీయ స్థాయి కళాకారులతో పాటు హర్షిత టీనా,జి.డింపుల్, పూజిత చందన,దాసరి గీతికశ్రీ,నల నాగుల భవ్య శ్రీ ల బృందం శాస్త్రీయ, జానపద నృత్యాలను ప్రదర్శిస్తారన్నారు. విశాఖకు చెందిన డి.హర్ష వర్ధిని, డి. సత్య ప్రసాద్వా,వాసుపల్లి వెంకట్ ల సినీ గీతాలాపన కార్యక్రమాలు పాటు చేసామని గంట్ల శ్రీనుబాబు నాగరాజ్ పట్నాయక్ పేర్కొన్నారు..అదేవిధంగా ఆఖర్షనీయమైన బహుమతులతో లక్కీ డిప్ ఉంటుందన్నారు. జర్నలిస్టుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగుతుం దన్నారు.

# మనస్తాపంతో గిరిజన మహిళ పురుగుల మందు తాగి మృతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మనస్తాపంతో గిరిజన మహిళ పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ధర్మతాళ్లగూడెం గ్రామానికి చెందిన సోంది చంద్రయ్య భార్య వెంకటరమణ (42) అనే గిరిజన మహిళ తమ పెద్ద కుమార్తెకు ఉన్న అనారోగ్య కారణాలవల్ల మరియు ఆర్థిక ఇబ్బందుల వల్ల మన మనస్తాపంతో శుక్రవారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు సాయంత్రం నాలుగున్నర గంటలకు కోతులు గుట్ట సిహెచ్ నందు చేయించగా అక్కడ వైద్యం పొందుతూ మరణించెందని తెలిపారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేసి శనివారం పోస్టుమార్టం నిర్వహించి పార్థివదేహాన్ని మృతురాలు బంధువులకు అప్పచెప్పినట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటరమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, మృతురాలికి భర్త, నలుగురు ఆడ పిల్లలు ఉన్నారు.

# పల్లెల దశ మార్చేందుకే పల్లె నిద్ర: ఎమ్మెల్యే రోషన్

ప్రజా భూమి , కామవరపుకోట



కూటమి ప్రభుత్వం పల్లెల దశ మార్చేందుకు పల్లె వెలుగు స్వర్ణ గ్రామం కార్యక్రమం చేపట్టిందని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రామన్నపాలెంలో పల్లె వెలుగు స్వర్ణ గ్రామం కార్యక్రమంలో భాగంగా ఆయన పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన అన్నారు. యేడాదిలోనే కూటమి ప్రభుత్వంలో ఎంతో అభివద్ధి జరిగిందన్నారు. అలాగే గ్రామంలో జరిగిన అభివద్ధితో పాటు చేపట్టాల్సిన పనులను ప్రజల నుంచి, అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కిలారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రామన్నపాలెంలో ఇప్పటికే రు. 32 లక్షలతో రహదారుల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. అలాగే మరో రు. 20 లక్షల పనులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ఎస్వీజే జూనియర్ కాలేజ్ కొనసాగేలా ఎమ్మెల్యే రోషన్ చూడాలని, అలాగే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఎంఎన్ఆర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఈ గ్రామంలో నయా పైసా అభివృద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామచంద్ర శేషు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మద్దిపోటి నాగేశ్వర రాంబాబు, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్‌బాబు, రావూరి కృష్ణ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు మండల అధికారులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన

ప్రజాభూమి, కామవరపుకోట





హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గత మూడు రోజుల నుండి కామవరపుకోట మండలంలోని తాడిచర్ల గ్రామంలో గల తాడిచర్ల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .హనుమాన్ జయంతి మూడొవరోజు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహింప చేశారు. అన్న సమారాధన కార్యక్రమానికి వడ్లపట్ల నూతన, నల్ల గోపు వారి గూడెం, తాడిచెర్ల కొత్త కాలనీ నుండి అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు . తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పదవ రోజుకు చేరుకున్న ఆదివాసి జె ఎ సి రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టంతో పాటు తమ ఇతర డిమాండ్ల సాధన కోసం ఆదివాసి జెఎసి చేపట్టిన నిరాహార దీక్షలు శనివారంపదవ రోజుకు చేరుకున్నాయి.10 రోజు రిలే నిరాహార దీక్షను ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహా దారు సోదెం రాజు ప్రారంభించి, మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పాల్గొన్న మోసం కన్నప్ప రాజు, తెల్లం శ్రీను, పూసం శ్రీను, కుంజా ముత్యాలరావు, తెల్లం భీమరాజు, తదితరులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా డీఎస్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిబిరాన్ని సందర్శించే సంఘీభావం ప్రకటించిన వారిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు, కార్యదర్శి పోడియం కొవ్వాడయ్య , సర్పంచులు తెల్లం వెంకమ్మ (బుట్టాయిగూడెం), ఊఈకే బుజ్జి( కె. ఆర్.పురం), మలిచి వెంకన్న బాబు (మంగయ్యపాలెం), కుంజా రమేష్, మల్లం చిన్న పెంటయ్య, మడకం చలపతిరావు, ప్రతాపరెడ్డి, తదితరులు ఉన్నారు.

# శ్రీ సీతారామ సమేత దాసాంజనేయ స్వామి ని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పెదపాడు మండలం ఏపూరు గ్రామంలోని శ్రీ సీతారామ సమేత దాసాంజనేయ స్వామి వారి హనుమాన్ జయంతి మరియు వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అర్చనల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యే చింత మనేని ప్రభాకర్ కి ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత సహా పలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమజ్జయంతి ఉత్సవాలలో హనుమాన్ చాలీసా పఠనం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా హనుమాన్ చాలీసా పఠనం చేశారు. హనుమజ్జయంతోత్సవాల మూడవరోజు శనివారం స్థానిక శ్రీరామ భక్త భజన సమాజం మహిళలచే 108 సార్లు హనుమాన్ చాలీసాను గానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి కరాటం సునీల్, రమ్యశ్రీ దంపతులు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ సోమవారం స్వామివారి గ్రామోత్సవం, 29వ తేదీ గురువారం అఖండ అన్న సమారాధనతో హనుమజ్జయంతి ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న సమారాధన జరిపించారు.

# నిందితుని ఎన్ కౌంటర్ చేయాలి మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



అభం శుభం తెలియని బాలికను అత్యాచారం చేసిన నిందితుని ఎన్ కౌంటర్ చేయాలని, లేదా కఠినంగా శిక్షించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగాఆయన శనివారం విలే కరులతో మాట్లాడుతూ మైలవరం మండలం ఏ.కంబాలదిన్నె గ్రామానికి వివాహానికి వచ్చిన అమృత నగర్ కు చెందిన దంపతులు మూడేళ్ల కుమార్తెతో వివాహానికి హాజరయ్యారు పాప ఆడుకునే సమయంలో కంబాలదిన్నె కు చెందిన నిందితుడు అభం శుభం తెలియని వచ్చిరాని మాటలతో ఏమి తెలియని చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం చాలా బాధాక రమని జీర్ణించుకోలేని విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆవేదన వెలకట్టలేనిదని,వారి ఆర్తనాదాలను చూడలేకపో తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని అన్యాయం జరిగిన ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు సమాజంలో జరుగుతు న్న రకరకాల సంఘటనలను పరిగణలోకి తీసుకొ ని పిల్లల పట్ల పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.

# జిల్లాలో శిథిలావస్థలో ఉన్న సంక్షేమ వసతి గృహాలకు రూ. 12 కోట్లతో కొత్త భవనాలు

**రూ. 5. 72 కోట్లతో 52 సంక్షేమ వసతి గృహాల భవనాలకు మరమ్మత్తులు**

**56 వసతి గృహాలలో 448 సిసి కెమెరాలు- సాంఘిక సంక్షేమ జెడి**


ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు జిలాల్లో శిధిలావస్థలో ఉన్న 4 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను 12 కోట్ల రూపాయలతో నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి చెప్పారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముక్కంటి మాట్లాడుతూ జిల్లాలోని కైకలూరు, పెదపాడు, గుండుగొలను, ముదినేపల్లి లలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల స్థానంలో 12 కోట్ల రూపాయలతో కొత్త భవనాలు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో మొత్తం 59 ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో 53 ప్రభుత్వ భవనాలలో, 6 ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 59 వసతి గృహాలలో 27 బాలుర వసతి గృహాలలో 1766 మంది విద్యార్థులు, 32 బాలికల వసతి గృహాలలో 2694 మంది విద్యార్థినిలు వసతి పొందుతున్నారన్నారు. వీరందరికీ 5130 దుప్పట్లు, కార్పెట్లు, టవల్స్, తదితర నిత్యం వినియోగించే వస్తువులు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్వహించే భవనాలలో 52 భవనాల మరమ్మత్తు పనులకు రాష్ట్ర ప్రభుత్వం 5. 72 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, మరమ్మత్తు పనులను పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం, సర్వశిక్షా అభియాన్, పబ్లిక్ హెల్త్ శాఖలకు అప్పగించడం జరిగిందన్నారు. 90 శాతం మేర పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పురోగతిలో ఉన్నాయని, వసతి గృహాలలో ప్రవేశాలు ప్రారంభానికి ముందే జూన్, మొదటి వారం నాటికి భవనాల మరమ్మత్తులు పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్షణపరంగా పలు చర్యలు తీసుకుంటున్నామని, 56 సంక్షేమ వసతి గృహాలలో 448 సిసి కెమెరాలు అమర్చామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 6900 మంది విద్యార్థినీ, విద్యార్థులను సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించామన్నారు. సిబ్బంది ఇంటింటికి వెళ్లి విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, వసతి గృహాలలో సౌకర్యాలు గురించి తెలియజేస్తున్నామ న్నారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసించే వారిలో 10వ తరగతి లో 87 శాతం, ఇంటర్మీడియట్ లో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ముక్కంటి తెలియజేసారు.

# కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలి...రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్...

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు ఉత్పత్తి చేసిన కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించకుండా కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.అయితే ఇప్పటికే కంపెనీలు,ట్రేడర్లు కోకో గింజలు కొనుగోలు చేశారని అయితే అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ధర చెల్లించకుండా తక్కువ ధరకు కొనుగోలు చేశారని మండిపడ్డారు. %శీ%అంతర్జాతీయ మార్కెట్లో కోకో ధర రూ.880 ఉన్నప్పటికీ కంపెనీలు కేవలం రూ.450 ధరకు కొనుగోలు చేసిన వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ప్రభుత్వం వాస్తవాలను పరిశీలించకుండా తమకు అనుకూలమైన రైతులతో మాట్లాడి ప్రస్తుతం ఉన్న పంట కొనుగోలు చేయాలని చెబుతూ రూ.450 కంపెనీలు ఇస్తాయని, రూ.50 ప్రభుత్వం చెల్లిస్తుందని ఏకపక్షంగా చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.ఒకవైపు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు కోకో పంట మద్దతు ధర కోసం ప్రత్యేక చట్టం తెస్తామని,భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మద్దతు ధర చెల్లించే విధంగా చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అయితే చట్టం తీసుకువచ్చే వరకు ప్రభుత్వం జోక్యం చేసుకొని కోకో రైతులకు సరైన ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కోకో ధర నిర్ణయించేందుకు ఆ కంపెనీలు నిర్దిష్ట విధానాన్ని అనుసరించే విధంగా ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇవ్వాలన్నారు. కంపెనీలు కొనుగోలు చేసిన ధరకు అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ధరకు ఉన్న వ్యత్యాసాన్ని కంపెనీలు చేయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.విదేశాల నుండి వచ్చే కోకో దిగుమతులు తక్షణం నిలిపివేయాలన్నారు.కోకో రైతుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రైతుల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# జిల్లాలో జూన్ 21వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యాచరణ..

**ఈనెల 27న 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహణకు సన్నాహాలు..**

**45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో థీమ్ ఆధారిత యోగాభ్యాసన..**

**పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా వ్యాప్తంగా జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల సంబంధించి కార్యాచరణ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జారీచేశారు. ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో ఏలూరు జిల్లాను యోగాంధ్రలో ప్రధమస్థానంలో నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్స వాలను ఈనెల 21న ప్రారంభించింది. ఇందులో భాగంగా జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి, రాష్ట్రంలో కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించారు. యోగాంధ్ర కార్య క్రమం నిర్వహణకు ఏలూరు నగరపాలక మున్సిపల్ కమీషనరు ను నోడల్ అధికారిగా నియమించారు. ఈనెల 27వ తేదీన 5 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఏలూరు మున్సిపల్ కమీషనరు, డిఆర్డిఏ పిడి, డిసివో, ఎల్ డిఎం, ఆయూష్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అందుకు తగిన యోగా శిక్షకులను, వేదిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈనెల 29వ తేదీ జూన్ 5వ తేదీ, జూన్ 11వ తేదీ, జూన్ 18వ తేదీల్లో ఆయా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ పివో, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్లను కలెక్టర్ ఆదేశించారు.జూన్ 21వతేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వ హణకు వేదిక గుర్తించడం,తదితర నిర్వహణ ఏర్పాట్లను ఏలూరు మున్సిపల్ కమీషనరు, డిఆర్డిఏ పిడి, డిఎస్ డివో, ఆయూష్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఇద్దరు మాస్టర్ ట్రైనీర్ల ను పట్టణ పరిధిలో 4-5 వార్డులకు కలిపి ఇద్దరు మాస్టర్ ట్రైనీర్లను గుర్తించామన్నారు. ప్రతి మండల స్థాయిలో కనీసం 200 మంది యోగా అభ్యాసకులను గుర్తించా లన్నారు. జూన్ 17వ తేదీన యోగాంధ్ర పై మాస్ ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సెట్ వెల్ సిఇఓను కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర వెబ్ సైట్ లో యోగా అభ్యాసకుల రిజిస్ట్రేషన్ ను సిపివో పర్యవేక్షించాల న్నారు.యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ/వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్, మండల స్థాయిలో యునిటీ త్రో యోగా, జిల్లాస్థాయిలో యోగా అండ్ యూత్ ఇతివృత్తాలతో పోటీలు నిర్వహించేందుకు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఇతర జిల్లా అధికారుల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు, మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు పోటీలు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన (స్టాటిక్, డైనమిక్), సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్ అంశాల్లోనూ గ్రూప్ కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు ఉంటాయన్నారు. ఆర్టిస్టిక్ యోగాలో యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే ఉంటాయన్నారు. అదేవిధంగా యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ రూపకల్పనతో పాటు యోగాపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ అంశాల్లోనూ పోటీలను నిర్వహించాలన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పట్టిష్టంగా అమలు చేయాలి

## సిపిఐ డివిజన్ కార్యదర్శి, కారం దారయ్య.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేసి, గిరిజన హక్కులను కాపాడాలని సిపిఐ పోలవరం డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. మండలంలోని కొత్తపేట శివారులో ఉన్న ఇళ్ల స్థలాల వద్ద కురసం రామలక్ష్మి అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దారయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేసింది శూన్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ సిబ్బంది ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ, గిరిజనులను చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని, ఎర్రజెండా పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జూలై 5, 6, 7 తేదీల్లో చింతలపూడి లో జరిగే సిపిఐ జిల్లా2వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చోడెం దుర్గ, బేతి కిషోర్, కురసం సూర్యచంద్రరావు, మడకం దుర్గారావు, బుద్దుల ముత్యాలమ్మ, చోడెం గంగరాజు, ఉడతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీల వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎం ఏ షరీఫ్ కి స్వాగతం పలికిన మైనార్టీలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎం. ఏ . షరీఫ్ శనివారం ఏలూరు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా రెవిన్యూ అతిథి గృహానికి చేరుకున్న ఎం. ఏ . షరీఫ్ కు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎన్ .ఎస్. కృపావరం మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ముస్లింల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల అమలుపై అధికారులతో షరీఫ్ సమీక్షించారు. అర్హులైన ప్రతీ ఒక్క ముస్లిం కి సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై జిల్లాలోని వివిధ ముస్లిం సంఘాల నాయకులు అందించిన వినతిపత్రాలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను షరీఫ్ అధికారులను ఆదేశించారు. అనంతరం తంగెళ్లమూడి మర్కజ్ మసీద్ కు వెళ్లి నమాజ్ చేశారు. అనంతరం ఏలూరు నుండి తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. ముస్లిం సంఘాల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పసుపు పండగ మహానాడు 2025 సభా వేదిక పనులు

## పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



కడప లో తెలుగుదేశం పార్టీ జాతీయ మహానాడు ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించేందుకు కడప జిల్లా మండలం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం సభా వేదిక వద్ద ప్రతినిధులు కూర్చోవడానికివ చేస్తున్న ఏర్పాటులను పర్యవేక్షించిన మహానాడు కమిటీ సభ్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదినం సందర్బంగా యాచుకులకు దుప్పట్లు పంపిణీ చేసిన గవిరెడ్డ్ గురునాద్

ప్రజా భూమి రౌతులపూడి



ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన అనంతరం జరిగిన వరుపుల సత్యప్రభ రాజా మొదటి పుట్టినరోజు వేడుకలు అభిమానులు,కార్యకర్తలు,కూటమి శ్రేణులు రౌతులపూడిలో ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం,రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు,కాకినాడ పార్లమెంట్ ఎక్సఆఫీషియో మెంబెర్,దివంగత నేత వరుపుల రాజా వీరాభిమాని గవిరెడ్డి గురునాధ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో ఉన్న 50 మంది యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసారు.ముందుగా సత్యదేవుని తొలి పావంచా వద్ద గురునాధ్, ఎమ్మెల్యే సత్యప్రభ పేరు మీద వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆమె మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూటమి ప్రభుత్వం అమలు చేయాలి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



2022 సంవత్సరంలో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని ఇచ్చిన తీర్పు ఈనాటికి అమలు కాలేదని, తక్షణమే కూటమి ప్రభుత్వం గ్రాడ్యుటిని అమలు చేయాలని సిఐటియు నాయకులు పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం చిన్నమటపల్లి గ్రామంలో అంగన్వాడీల మండల స్థాయి సమావేశం కనకమహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్న ఈ కాలంలో నిత్యవసర వస్తువులు ధరలు, కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలై నెలలో అంగనవాడిలకు వేతనాలు పెంచుతామని, మినిట్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయటం లేదని మండిపడ్డారు. మినీ వర్కర్ల జీవో ఇవ్వలేదని అన్ని ఆఫర్ కలిపి ఒక యాప్ చేస్తామని కొత్తగా తెచ్చిన బాల సంజీవిని యాపుల వలన అంగన్వాడీలు ఆనందిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. అంగన్వాడి సమస్యల పరిష్కరించుకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు సోయం.చినబాబు, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, గౌరవ అధ్యక్షురాలు సున్నం.రంగమ్మ, సవలం.సునీత, కట్టం.సుజాత, ఎం అన్నపూర్ణ, యస్ లలిత, రాములమ్మ, సునీత, దూలమ్మ, లక్ష్మీ కుమారి, రమాదేవి, రమణమ్మ, విజయలక్ష్మి, ముత్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరకంచి,వేములపాలెం గ్రామాల్లో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి, వేములపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకట రమణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి లొండ లోవరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకురాలు ఎమ్మెల్యే సత్యప్రభకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పలు సేవా కార్యక్రమాలు చేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,రాష్ట్రంలో,నియోజకవర్గంలో సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఆదర్శ నాయకురాలిగా అందరి మన్నలు పొందుతున్నారని తెలిపారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే సత్య ప్రభ నిండు నూరేళ్ల ప్రజా జీవితంలో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు.అనంతరం కార్యకర్తలకు కేకు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెద్దనాపల్లి లో ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అడుగులు వేస్తున్నారని స్థానిక ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) అన్నారు. ఈ మేరకు మండలంలోని పెదనాపల్లి గ్రామంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ పుట్టినరోజు వేడుకలను స్థానిక సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ ని కట్ చేసి ప్రజలకు పంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రత్తిపాడు శాసనసభ్యురాలు సత్య ప్రభుకు వారి గ్రామం తరపున ఏలేశ్వరం మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే సత్య ప్రభను ఎన్నుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు వేగవంతంగా జరగడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నియోజకవర్గ ప్రజలు పార్టీ శ్రేణులు.

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు





ప్రత్తిపాడు నియోజకవర్గముశాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ఆమె అభిమానులు, అనుచరులు పుట్టిన రోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సత్య ప్రభ పేరున స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ వద్ద కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని శంఖవరం రౌతులపూడి ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాలకు చెందిన అనేకమంది అభిమానులు నాయకులు కూటమి నాయకులు ఎమ్మెల్యే వరిపుల సత్య ప్రభ కు ఫ్లెక్సీలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తో కేకులు కట్ చేసి ఘనంగా ఆమె జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి లో పెంటకోట శ్రీధర్ మాజీ జడ్పిటిసి జ్యూతుల పెదబాబు ఏలేశ్వరంలో బుదిరెడ్డి గోపాలకృష్ణ మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం టీ.రాయవరం సర్పంచ్ తడవర్తి సుబ్బారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు సిరిపురం గ్రామంలో దనేకుల వీరభద్రరావు ఆధ్వర్యంలోనూ ప్రత్తిపాడు మండలం సర్వవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు ఆధ్వర్యంలోనూ సత్య ప్రభ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో మూడు కేజీల నుండి 15 కేజీల వరకు ఉండే కేక్లను కట్ చేసి మజ్జిగను ప్రజలకు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే సత్య ప్రభ దినోత్సవాన్ని నియోజకవర్గంలో అత్యంత ఘనంగా పెద్ద ఎత్తున సంబరాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఎమ్మెల్యే సత్య ప్రభ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెకు మంచి ఆరోగ్యం ఐశ్వర్యం శాంతి సమాధానం కలగాలని పూజలు ప్రార్థనలు దేవునికి చేస్తూ నియోజకవర్గ పట్ల ఆమె చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్రంలోనే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు ఏ ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చేస్తూ రవాణా సౌకర్యానికి రోడ్ల నిర్మించుదు పేదలకు నిర్మాణం చేపట్టి నిరుపేదలకు మంచి పరిపాలకురాలుగా ఆమెను తీర్చిదిద్దాలని దేవుని కోరుతూ ప్రార్థనలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# పర్వత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు

ప్రజా భూమి శంఖవరం





ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో టిడిపి నేత దివంగత వరుపుల రాజా సుస్థిర స్థానం సంపాదించుకున్నారని,అకాల మరణంతో రాజా మరణించిన తర్వాత రాజా సతీమణి వరుపుల సత్య ప్రభ కష్టకాలంలో పార్టీ అప్పగించిన బాధ్యతలను తీసుకుని భర్త మంచితనం,ప్రజల అభిమానం తోడవడంతో ఎమ్మెల్యేగా గెలుపొందారని,ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కుటుంబ బాధ్యతలను కూడా పక్కనపెట్టి నిస్వార్థంగా తన భర్తను నమ్ముకున్న కార్యకర్తలను ప్రజలను కాపాడుకుంటూ మంచి పరిపాలన దక్షురాలిగా పేరొందారని పత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం శంఖవరంలో పర్వత సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆమె జన్మదినం వేడుకలు ఘనంగా జరిపారు.కార్యకర్తల సమక్షంలో పర్వత సురేష్ కేక్ కట్ చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ,రాష్ట్రంలో, నియోజకవర్గంలో సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటూ వారి కష్ట సుఖా లలో పాలుపంచుకుంటూ ఆదర్శ నాయకు రాలిగా అందరి మన్నలు పొందుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే సత్య ప్రభ నిండు నూరేళ్ల ప్రజా జీవితంలో సుభిక్షంగా ఉండా లని ఆకాంక్షించారు.అనంతరం కార్యకర్తలకు కేకు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర వాసు, దాసరి శివ,కుమార్,రౌతు శ్రీను,ములికి వెంకన్న, బందిలి వీరబ్బాయి, పాపారావు,కొల్లు బోయిన రాజు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా పట్ల భయం వద్దు.. అప్రమత్తంగా ఉందాం.

## ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది.

## వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుందాం -మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



కరోనా పట్ల ఆందోళన వద్దు.. కానీ అప్రమత్తంగా ఉండాలి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలు తీసుకొని కరోనా వైరస్ నిర్మూలనకు కృషి చేద్దాం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కె. గంగవరం మండలం సత్యవాడ గ్రామంకు చెందిన సలాది వెంకట్రావు (64) అనే వ్యక్తికి కరోనా పాజిటివ్ రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ స్పందించారు. ముఖ్య పనుల విషయమై అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. సత్యవాడకు చెందిన సలాది వెంకట్రావుకు రాపిడ్ టెస్టులోను, ఆర్ టి పి సి ఆర్ టెస్ట్ లోనూ కరోనా పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో, ఆయనతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఆర్ టి పి సి టెస్ట్ లు చేసేందుకు తరలించామన్నారు. కరోనా వైరస్ పై ప్రజల్లో అవగాహన కోసం ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తోను మాట్లాడి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని, ప్రజలు స్వచ్ఛందంగా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, జన రద్దీ ఉన్న ప్రాంతాల్లో మాస్కులు ధరించాలి అని కోరారు. కరోనా పాజిటివ్ వచ్చిన వెంకట్రావుకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. కరోనా వైరస్ తేలికపాటి లక్షణాలు మాత్రమే ఉన్నాయని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తెలిపారు అన్నారు. ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా కరోనా వైరస్ లక్షణాలు జలుబు, దగ్గు, జ్వరం కనిపిస్తే ఆసుపత్రికి వెళ్ళి, పరీక్షలు చేయించుకుని తగిన వైద్య సేవలు పొందాలని కోరారు.

# కోవిడ్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలో కోవిడ్ నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. శనివారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూనివర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్ తో వీసీ సమావేశమై పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కరోనా కేసులు మరలా నమోదవుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, శానిటైజర్లతో చేతులు శుభ్రం చేసుకోవడం వంటి కోవిడ్ నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం కాకినాడ తాడేపల్లిగూడెం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలు కోవిడ్ జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూచించిన నియమ నిబంధనలపై అందరికీ అవగాహన కల్పించి స్వీయ పరిరక్షణతో కోవిడ్ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రాంగణ కళాశాలలు, అనుబంధ కళాశాలలు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని కళాశాలలు మొక్కలు నాటి పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎక్కువ మంది యువతను యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. నెల రోజులు పాటు వినూత్న రీతిలో యోగాంధ్ర ప్రోగ్రాం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అడవి పుంత ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కి ప్రజా సంఘాల వినతి

ప్రజాభూమి గొల్లప్రోలు.



గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామ పరిదిలో ఉన్న అడవి పుంత రోడ్డు తాండ్ర ఫ్యాక్టరీ యాజమాన్యం ఆక్రమన పై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం తహసిల్దార్ కి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు లు మాట్లాడుతూ రైతులు నిరంతరం రాకపోకలు సాగించే అడవి పుంతరోడ్డును అక్రమంగా ఆక్రమించుకోవడానికి తీవ్రంగా ఖండించారు. పుంతలో కరెంట్ ట్రాన్స్ పార్మర్ ఏర్పాటుచేసి, రోడ్డుపై కలప వేస్తున్నారన్నారు.అలాగే మామిడి తాండ్ర నుండి వచ్చె వ్యర్థాలను పుంతలో మరియు రోడ్డు మీద వేస్తున్నారన్నారు..లి దీని వల్ల ఆ పుంతలో వెల్లే రైతులు వర్షాల పడే టైంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కావున ప్రజల,రైతుల బాదలను గర్తించి తక్షణమే అడవి పుంతను సర్వే చేయించి ఆక్రమణలు తొలిగించాలని అలాగే సంబంధిత మామిడి తాండ్ర ప్యాక్టీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు(వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడితి సతీష్, ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు డి. నారాయణమూర్తి, గుడాల చార్లెస్, బల్ల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు పుట్టపర్తికి తరలిన లేపాక్షి టిడిపి నేతలు.

ప్రజాభూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు, మండల పరిధిలోని ప్రతి పంచాయతీ గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పుట్టపర్తి లో జరుగుతున్న మినీ మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు. మండల టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో వందలాదిగా మినీ మహానాడు కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. హిందూపురం శాసనసభ్యులు పిలుపుమేరకు పలు వాహనాల్లో తరలి వెళ్లారు.

# ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.



ప్రజాభూమి, అనంతపురము

ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డిఓ, కేశవ నాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరికుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రిమాండ్ ఖైదీల్లో మార్పు రావాలి -ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయండి

## -న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్షణికావేశంలో తప్పులు చేసి ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీల్లో మార్పు రావాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలోని గదులు, మరుగుదొడ్లు, వంటగది, నిత్యావసరాలు తదితర వాటిని పరిశీలించారు. అంతకుముందు ఖైదీలతో నేరుగా వివరాలు తెలుసుకున్నారు. ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు, ఏమి నేరాలు చేశారు, ఆహారం ఎలా ఉంటుంది, జైలు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారా, వైద్య సౌకర్యాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, తప్పులు చేసి జైళ్లకు రావడం వల్ల కుటుంబ సభ్యుల గౌరవ మర్యాదలకు భంగం కలుగుతుందన్నారు. గ్రామంలో కూడా జైలుకు వచ్చి వెళ్లిన వ్యక్తులను దూరంగా ఉంచుతారని తెలిపారు. ప్రస్తుతం ఉపకారాగారంలో ఫిర్యాదుల పెట్టె సక్రమంగా లేదని, వెంటనే ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉపకారాగారాధికారి హనుమన్నను ఆదేశించారు. ఖైదీల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన ఖైదీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అలాంటి వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కళావతి, పార్వతి, భరత్ సింహా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్యతాహారంతో సంపూర్ణ ఆరోగ్యం -ఐసిడియస్ సిడిపిఓ శాంతి





ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ అధికారిణి శాంతి పేర్కొన్నారు. హిందూపురం త్యాగరాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడిని శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ ఉన్న వారి ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ వయస్సు బాలికలకు శారీరక, మానసిక స్థితిపై ఖచ్చితంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం క్షేత్ర స్థాయిలో మనకు చేరువలో ఉన్న మహిళా పోలీసు, ఐసీడీఎస్ శాఖకు సంబంధించిన కౌన్సిలర్లు తమ ప్రాంతాలలో కిశోరి బాలికలతో ఒక గ్రూపు తయారుచేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో వాట్సా ప్ గ్రూపును క్రియేట్ చేయాలని సూచించారు. బాలికలతో స్నేహ పూర్వకంగా ఉంటూనే వారి శారీరక, మానసిక స్థితిగతులపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రాఘవేంద్ర టిఫెన్ కార్నర్ యాజమాన్యం ప్రతిమ, ప్రశాంత్ దంపతులు విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, కె. సాయికళ, సూపర్వైజర్లు జయమ్మ, అనిత, సరస్వతి, మహిళా పోలీసులు విజయభారతి, అనీలా, అంగన్వాడీ కార్యకర్త తసీనా, ఉపాధ్యాయులు బి. యస్. కుమారి, మమత, శిరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో న్యాయవాది అరెస్ట్

## -రిమాండ్ కు తరలించిన పోలీసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ధర్మవరం పట్టణం లో గత ఏడాది మే 25వ తేదీన జరిగిన యువ న్యాయవాది, ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘం జాతీయ నాయకులు సంపత్ కుమార్ హత్య కేసులో న్యాయవాది కేసీ నాగార్జున రెడ్డిని అరెస్టు చేసినట్లు హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, అబ్దుల్ కరీం లతో కలిసి డిఎస్పీ మీడియా సమావేశంలో వివరించారు. జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు దర్యాప్తులో భాగంగా హిందూపురం రూరల్ ఆఫ్ గ్రేడ్ ఇన్స్పెక్టర్ అంజనేయులు, ఎస్సైలు ముని ప్రతాప్, మునీర్ అహమ్మద్, నరేంద్ర తదితరులతో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీన నాగార్జున రెడ్డి కర్ణాటక రాష్ట్రం, దేవనహళ్ళి సమీపంలో ఉన్న సిగ్నేచర్ క్లబ్ రిసార్ట్ లో ఉండగా అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని, నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు డిఎస్పీ చెప్పారు. ధర్మవరం చెరువు రెండవ మరువ వద్ద గత ఏడాది మే 29వ అర్ధరాత్రి హత్యచేసి సంఘటనను పోలీసు యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేదించడం జరిగిందన్నారు. న్యాయవాది కృష్ణారెడ్డి తన ఇంటి దగ్గర ఉన్న స్థల విషయమై హిందూపురం పట్టణానికి చెందిన మేళాపురంలో ఉన్న శ్రీకాంత్ కు ఇంటి స్థల విషయమై గొడవలు జరిగినాయని, సదరు శ్రీకాంత్ కు జూనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్న బెర్లు సంపత్ కుమార్ అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని ఒకరి పై మరొకరు క్రిమినల్ పెట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో సంపత్ కుమార్ పై కుట్ర పన్ని గత ఏడాది మే 29వ తేదీ రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో హిందూపురం మండలం కొటిపి నుండి కర్ణాటక చింతలపల్లి కి పోవు తారు రోడ్డు ప్రక్కన ఉన్న కాలువ దగ్గరకు సంపత్ కుమార్ ను తీసుకెళ్లి మద్యం తాగించి కొడవలి, బాకు, పగిలిన బీరు బాటిల్ సీసాలతో పొడిచి నరకి చంపి కారు డిక్కీలో మృతదేహాన్ని వేసుకొని ధర్మవరం చెరువు రెండవ మరువ ధర్మవరం- కృష్ణాపురం పోవు రోడ్డు ప్రక్కన ముళ్ళ కంపలలో పారేసినట్లు డిఎస్పీ తెలిపారు. కేసును చేదించడంలో భాగంగా ప్రత్యేక బృందం రెండవ నిందితుడుగా ఉన్న నాగార్జున రెడ్డిని అరెస్టు చేశామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని రెండవ నిందితుడిగా ఉన్న నాగార్జున రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, మొదటి ముద్దాయి అయిన న్యాయవాది కృష్ణారెడ్డి పరారీ లో ఉన్నట్లు డిఎస్పీ వివరించారు.

# ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి శ్రీకారం

**రూ.75 లక్షల ఎంపీ నిధులతో విశ్రాంతి ధామం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రూ.75 లక్షల ఎంపీ నిధులతో (ఎంపీ లాడ్స్) విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ , “గతంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి ఆసుపత్రిని సందర్శించిన సమయంలో, 500 పడకల ఆసుపత్రిలో రోగుల రద్దీ ఎక్కువగా ఉండే సందర్భాల్లో, వారితో వచ్చే సహాయకుల కోసం సరైన విశ్రాంతి ప్రాంతం లేకపోవడం గమనించాం” అన్నారు. “చెట్ల కింద ఆసుపత్రి వెలుపలే వారు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఈ విషయంపై చర్చించి, వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నాం. ఆ నేపథ్యంలోనే ఈరోజు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ.75 లక్షల వ్యయంతో విశ్రాంతి భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం చేపట్టాం. మొదటి దశలో భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక హాల్ పురుషులకు, మరొకటి మహిళలకు విడిగా ఏర్పాటు చేస్తున్నాం”అని అన్నారు. రోగుల సహాయకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించటం మనందరి బాధ్యత. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిని కూడా ఈ విషయంపై కోరామని ఎంపీ తెలిపారు. “అనంతపురం జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించబడుతున్న ఇదే మొదటి విశ్రాంతి భవనం. ఇది దేశంలో మోడల్‌గా నిలవాలి. కేంద్ర ప్రభుత్వం దీన్ని చొరవగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భవనాలను నిర్మించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను” అన్నారు. ఈ విశ్రాంతి ధామం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు సౌకర్యవంతమైన వసతులు పొందగలుగుతారన్నారు. ఇది అనంతపురం జిల్లా ఆరోగ్య రంగ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుందన్నారు. రాష్ట్రంలోనే ఇలాంటి విశ్రాంతిదామం 3వదని, రోగుల అటెండర్ల ఇబ్బందులు చూసి దీనిని నిర్మిస్తున్నామని, మిగిలిన ఆసుపత్రుల్లో కూడా విశ్రాంతిదామం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరుతామన్నారు. విశాఖ, తిరుపతి తర్వాత అనంతలో తల్లిపాల కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, కేంద్ర సహకారంతో ఇంకా ఆసుపత్రుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్ని మారుస్తున్నామన్నారు. ఎంపీ నిధులతో నిర్మిస్తున్నందుకు ఎంపీ అంబికాకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. 560 పడకల ఆసుపత్రిలో 1,200 మందికి చికిత్సలు అందుతున్నాయని, 2,500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, అందుకే 1200 పడకల ఆసుపత్రికి మార్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఈ విశ్రాంతి ధామమ్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. ఇది పూర్తైన తర్వాత ముంబై తరహాలో డార్మెట్రీ కూడా నిర్మిస్తామన్నారు. నామమాత్రపు ఛార్జీలతో రోగుల అటెండర్లు ఉండేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టి.సి. వరుణ్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ హేమలత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు..వారిపై చర్యలు తీసుకోండి:అడిషనల్ ఎస్పీని కోరిన జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- వైసీపీ నేతలతో కలిసి ముగ్గురు ఎమ్మెల్యేలపై రాతమూలక ఫిర్యాదు
- పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు : అనంత
- కేసు బుక్ చేసి విచారణ చేయండి : తలారి రంగయ్య



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి చొరబడి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టీడీపీ ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు(కళ్యాణదుర్గం నియోజకవర్గం, అనంతపురం జిల్లా), ఎంఎస్ రాజు (మడకశిర నియోజకవర్గం శ్రీసత్యసాయి జిల్లా), దగ్గుపాటి ప్రసాద్ (అనంతపురం అర్బన్), ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పోలీసు ఉన్నతాధికారులను కోరారు. శనివారం వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న, మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ విలేకరులతో మాట్లాడుతూ, “ఈనెల 21వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో మడకశిర ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్‌లు నా అనుమతి లేకుండా నా వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లి దురుసుగా అప్రవర్తించారు. వాస్తవానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటోతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు జెడ్పీ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించిన మా నాయకుడు, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఆయన ఫోటోను నా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నా. ఒకవేళ జగన్ ఫొటో ఉండకూడదని మాకు వాళ్లు చెప్పింటే మా నాయకులతో చర్చించి నిర్ణయం తెలియజేసేవాళ్లం. అలా కాకుండా అనుమతి లేకుండా నా ఛాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఒక బీసీ మహిళ జెడ్పీ చైర్పర్సన్ గా ఉందన్న విచక్షణ లేకుండా జ్ఞానాన్ని మరచి నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ప్రజాస్వామ్యంలో గౌరవంగా ఉన్న నాకు అవమానం జరిగేలా ప్రవర్తించడం బాధాకరం. ఈ విషయంలో జెడ్పీ అధికారులకు ఎలాంటి సంబంధం లేదు. కానీ జెడ్పీ సీఈఓను రెడ్డి అంటూ సామాజిక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడి కక్షసాధింపు ధోరణిలో ఫొటోలు తీసి వేయించడం బాధాకరం. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎమ్మెల్యేలు వాటిపై దృష్టి పెట్టాలి. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో తొలి బీసీ మహిళా చైర్‌పర్సన్‌గా ఉన్న నాకే ప్రొటెక్షన్ లేకుండా అవమాన పరిచారు. ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? చంద్రబాబు, కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టండి. జిల్లాలో రైతాంగం అకాల వర్షాలతో నష్టపోయారు. రైతులకు ఏ పథకం అందించలేదు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా పరిపాలన చేయండి. ఎక్కడో అట్టడుగున ఉన్న బోయ సామాజిక వర్గానికి చెందిన నన్ను గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఏం గుర్తింపు ఇచ్చారు? బీసీ మహిళలు రాజకీయంగా ఎదగకూడదని అనుకుంటున్నారా? రాయదుర్గం, గుంతకల్లు ఎమ్మెల్యేలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే. బీసీలపై మీకు గౌరవం ఉంటే వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వండి. మా జగనన్న గుర్తించడం వల్లే గతంలో గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ రోజు మమ్మల్ని గౌరవించారు కనుకే మేం జగనన్న ఫొటోను మా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నాం. బీసీ మహిళ చైర్మన్‌గా ఉందని మీరు ఓర్వలేకపోతున్నారు. మీ బెదిరింపులకు మేం భయపడం. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాతో పాటు జెడ్పీటీసీలకు, జెడ్పీ అధికారులకు ప్రొటెక్షన్ కల్పించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం” అని తెలిపారు.

**పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు : అనంత**

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, “ఈ నెల 21వ తేదీన జెడ్పీ సమావేశం జరిగే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇతరులు కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చాంబర్‌లోకి ప్రవేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను ఎలా పెడతారంటూ దుర్భాషలాడారు. వ్యక్తిగతంగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను కించపరిచారు. వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీని కోరాం. ప్రజాస్వామ్యంలో ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇండిపెండెంట్ బాడీలు. అక్కడ ముఖ్యమంత్రి ఫొటోలే ఉండాలి.. ఇతరుల ఫొటోలు ఉండకూడదన్న నిబంధన ఎక్కడా లేదు. చైర్మన్ హోదాలో కేటాయించిన గదిలో ఎవరి ఫొటోలు ఉండాలి? ఎవరివి ఉండకూడదు అనే రూల్స్ లేవు. జెడ్పీ సమావేశం జరుగుతుండగానే మధ్యలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇతర వ్యక్తులను తీసుకెళ్లి జెడ్పీ మహిళా చైర్‌పర్సన్‌ను కించపరిచేలా వ్యవహరించారు. ఎమ్మెల్యేలు తమ కాలర్స్‌కు వైర్‌లెస్ మైక్‌లు పెట్టుకుని పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు. శాసన సభ్యులు జిల్లా పరిషత్‌లో అధికార మెంబర్లు కాదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు గౌరవ సభ్యులు మాత్రమే. వారికి ఓటు హక్కు కూడా లేదు. జడ్పీలోనే కాదు.. అనంతపురం కార్పొరేషన్‌లో కూడా ఇలాంటి చర్యలకే పాల్పడ్డారు. వెంటనే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరాం. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికీ వైసీపీ అధికారంలో ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడక్కడా దించారు. కొన్ని చోట్ల దించాలని ప్రయత్నించారు. అందులోనూ వాళ్లు వైఫల్యం చెందారు. ఇక చేతగాక జెడ్పీ చైర్మన్ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా చూడాలని చేశారు. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలను భయభ్రాంతులను చేయాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతోంది. జెడ్పీ చైర్మన్ పర్మిషన్ లేకుండా ఆమె వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లిన కళ్యాణదుర్గం, మడకశిర, అనంతపురం ఎమ్మెల్యేలతో పాటు వీడియోలో ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం” అని తెలిపారు.

**కేసు బుక్ చేయండి.. విచారణ చేయండి**


మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ “ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ముందు గౌరవనీయులు అనేది ఉంటుంది. ముగ్గురు కొత్త శాసన సభ్యులు ఏం నేర్చుకున్నారు? వాళ్లకు ఏం ఎక్కువైందో నాకు అర్థం కావడం లేదు. డబ్బు ఎక్కువైందో.. అదృష్టం ఎక్కువైందో..! ఎవరైతే పాత శాసనసభ్యులు ఉన్నారో.., అనుభవజ్ఞులు ఉన్నారో వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించండి. వాళ్లు వాడిన భాష, ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయంగా ఉంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఒక్కటే కోరుతున్నాం. కేసు బుక్ చేయండి. విచారించండి. పునరావృతం కాకుండా చేయండి. ఎక్కడైనా సరే.., పార్లమెంట్‌లో కూడా మా పార్టీకి, మాకు కేటాయించిన గదుల్లో మా నాయకుల ఫొటోలే ఉంటాయి. అది గుర్తుపెట్టుకోండి. అన్ని గవర్నమెంట్ ఆఫీసుల మీద ఈవెన్ కలెక్టర్ ఆఫీస్ మీద కూడా వీళ్లు ఇలాగే వెళ్తారు. ఎస్పీ ఆఫీస్ మినహాయింపేమీ కాదు. రేపు యూనివర్సిటీలు కూడా మినహాయింపు కాదు. చైర్‌పర్సన్ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కాదు. నెల జీతం తీసుకోవడం లేదు. అలవెన్స్‌లు మాత్రమే తీసుకుంటున్నారు. ఇంకా గట్టిగా మాట్లాడితే గవర్నర్ ఫొటోలే అన్ని చోట్లా ఉండాలి. ముఖ్యమంత్రికైనా, మంత్రులకైనా గవర్నర్ పేరుతోనే జీవోలు వస్తాయి. ఇక డిప్యూటీ సీఎంకు రాజ్యాంగ హోదా లేదు. చారిత్రక అవసరమో, మీ అవసరమో అలా తెచ్చి బలవంతంగా రుద్దారు. ఎక్కడా రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గవర్నర్ ఫొటో కనపడడం లేదు. ఇది గవర్నమెంటా? కాదా? మేయర్ ఛాంబర్‌లోకి కూడా అలాగే వెళ్లారు. అదే 20 ఏళ్ల క్రితం నేను చూశా. మా ఆఫీస్‌ల మీద ఎమ్మెల్యేలు, ఎంపీలు దౌర్జన్యం చేస్తే ప్రజలంతా రోడ్లు ఎక్కేవాళ్లు. నేను పీడీగా ఉన్న సమయంలో కూడా జరిగింది. మాకు ప్రతీదీ రాజకీయం చేయాలని లేదు. కానీ, గౌరవాన్ని కాపాడుకోవడం ముఖ్యం. చట్టాన్ని ఎంత గొప్పవాడైనా చేతుల్లోకి తీసుకోకూడదు. సీనియర్ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించడండి. లేకపోతే ఏం జరుగుతుంతో టైం విల్ జడ్జ్” అని రంగయ్య తెలిపారు.

# పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన

## -న్యాయం చేయాలని డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో గత వారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తమ బంధువు మృతి చెందగా, ఈ కేసు విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మృతుడి బంధువులు హిందూపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు.శ్రీ సత్య సాయి జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొట్నూరు వద్ద వారం రోజుల క్రితం ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వీరన్న అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా బెంగళూరు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ వీరయ్య మృతి చెందాడు. అయితే ప్రమాదం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజ్ ను కూడా పోలీసులు సంపాదించలేదని, ప్రస్తుతం వెళ్లి అడిగితే అప్పటికే డిలీట్ అయిపోయాయని పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. పోలీసులు న్యాయం చేయలేదని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు మృతదేహంతో వీరయ్య కుటుంబ సభ్యుల ఆందోళన చేపట్టారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడంలో జాప్యం చేస్తున్నారని, నిందితుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ధర్నాకు దిగినట్లు బంధువులు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, పారదర్శకంగా దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కారణంగా పోలీస్ స్టేషన్ వద్ద కొంత ఉద్రిక్తత నెలకొంది. ధర్నా చేస్తున్న వారిని శాంతింపజేయడానికి పోలీసులు ప్రయత్నించి రెండు రోజులలో ప్రమాదానికి గురి చేసిన వాహనాన్ని సీజ్ చేస్తామని తెలపడంతో మృతుడి బంధువులు శాంతించారు.



## వంట ఏజన్సీలు, ఆయాలు, వాచ్మెన్ ల సమస్యలు పరిష్కరించాలి ఏఐటీయూసీ




ప్రజాభూమి పోరుమామిళ్ల : ప్రభుత్వ పాఠశాలల యందు పనిచేస్తున్న వటఏజన్సీలు, ఆయాలు,వాచ్ మెన్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి,వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మధ్యాహ్నభోజనపథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాంద్ భాష,ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలసపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న చాంద్ భాష,రమణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలల యందు తమ శాయశక్తులా కష్టపడి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట ఏజన్సీ కార్మికులు, హెల్పర్లు, ఆయాలు, వాచ్మెన్ల కష్టానికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని,కేవలం రోజుకు వంద,రెండు వందల రూపాయలతో కుటుంబాన్ని ఎలా పోషిస్తారో, ఆరోగ్యపరమైన ఖర్చులు ఎలా భరిస్తారో ఆలోచించాలన్నారు. వారికి అందించే నామమాత్రపు గౌరవవేతనాన్ని కనీసం పదివేలకు పెంచాలన్నారు.అదే విధంగా నామమాత్రంగా ఉన్న వంట ఛార్జీలతో పిల్లలకు నాణ్యమైన భోజనం ఎలా అందుతుందో సమాధానం చెప్పాలన్నారు.మెనూ మార్చినంత మాత్రాన సరిపోదని ప్రస్తుత నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వంట ఛార్జీలు పెంచాలన్నారు.వంట ఏజన్సీలకు,ఆయాలకు,వాచ్ మెన్ లకు పెండింగులో ఉన్న వేతనాలు,బిల్లులు చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినప్పుడల్లా వీరిని తొలగించాలని ప్రయత్నించడం, ఒత్తిడి తేవడం సమంజసం కాదన్నారు.సరియైన కారణాలు లేకుండా తొలగించే చర్యలు మానుకోవాలన్నారు. కార్మికులకు పి ఎఫ్,ఈఎస్ఐ తోపాటు వీరి పోస్టులకు చట్టబద్ధత కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం చేపట్టక తప్పదన్నారు.తదనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడుగా కె.నరసయ్య, ఉపాధ్యక్షులుగా అహెూరాన్,ప్రధాన కార్యదర్శిగా కళావతి,సహాయ కార్యదర్శులుగా రమాదేవి,పీరయ్య, కోశాధికారిగా సుబ్బయ్య,కమిటీ సభ్యులుగా మహాలక్ష్మి,సువర్ణ,,మార్తమ్మ, లక్ష్మి నారాయణ,ఆదిలక్ష్మి,బీబిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు మోహన్,పీరయ్య,సిపిఐ మండల కార్యదర్శి జి.సునీల్ మరియు కార్మికులు పాల్గొని,నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## రేషన్ షాపుల నుంచే రేషన్ బియ్యం పంపిణీ..



ప్రజా భూమి తొండూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ ఒకటో తేదీ నుంచి తిరిగి గతంలో మాదిరిగానే రేషన్ డీలర్లు నిత్యావసర సరుకులు పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తహసీల్దార్ బి రామచంద్రుడు తెలిపారు. శనివారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలని తెలిపారు. వృద్ధులకు ఇంటి వద్దకే పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల భీమా జనసేనపార్టీ సీనియర్ నేత ప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గం లో జనసేనపార్టీ సీనియర్ నేత డి యస్ పి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లు సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీఅధ్యక్షులు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పులివెందుల లో జనసేనపార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు,పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్త లకు,వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడా నికి,సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతోగానో దోహదపడుతుంది. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా,50 వేల రూపాయల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుంద॔న్నారు.జనసేనపార్టీ సభ్యత్వం చేయించుకొన్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, విరమహిళలు ఈ కిట్లని తీసుకో వాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో యువరా జ్,మనోజ్, బాబావల్లి, ఫరూక్, ఉమర్, కులయప్ప, షరీఫ్ పాల్గొన్నారు.

## వైభవంగా స్థాపన స్తపన తిరుమంజనం ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శనివారం నాడు వేకువ జామున స్తపన తిరుమంజనం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట తాసిల్దార్ ఏ.వి రాములమ్మ టెంపుల్ ఇన్స్పెక్టర్, నవీన్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు పాల్గొని పట్టు వస్త్రాలు పూజా సామాగ్రిని స్వామి వారికి అందజేశారు వేదపండితుల మంత్రోక్షరానలు మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత చేరుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ తో ఉన్నత స్థాయికి చేరుకోవాలని బెస్త సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం హిందూపురం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన 2024-2025 సంవత్సరమునకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 500 మార్కులకు పైన పొందిన బెస్త కుల విద్యార్థి, విద్యార్థినులకు, బెస్త సేవా సంఘం మోడల్ కాలనీ బెస్త భవన్ లో ప్రోత్సాహకాలు అందించారు. విద్యార్థులకు నగదు పారితోషికం తో పాటు ప్రశంసా పత్రం, మెమొంటో, భగవద్గీత అందజేసి సన్మానించారు. అనంతరం బెస్త సంఘం నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కష్టపడి విద్యాభ్యాసం చేస్తుంటారని, వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు సంఘం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం హిందూపురం అధ్యక్షులు బెస్త లక్ష్మీనారాయణ, విశ్రాంత ఎమ్మార్వో శ్రీరాములు, వెంగముని, గోరంట్ల అధ్యక్షులు నరేష్, బెస్త సేవా సంఘ సభ్యులు శివయ్య, శ్రీనివాసులు మనోహర్ అనిల్, తిమ్మప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం: నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాం

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని,నాయకులకు, కార్యకర్త లకు అండగాఉంటామని,ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేం దుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. ఉచిత బస్సు, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వి న తి ప త్రా ల ను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజే శారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27 28 29 న జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మహానాడు విజయవంతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త తరలిరావాలి

### ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి, నల్లగొండ సుబ్బారెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఈనెల 27 28 29 కడప లో నిర్వహించే మహానాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఒంటిమిట్ట మండల అధ్యక్షురాలు నలగొండ లక్ష్మీదేవి, భర్త నల్లగొండ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ యువ అధినేత ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నారని అన్నారు తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించబడిన పార్టీ అని ఆమె అన్నారు మహానాడు వేదికగా టీడీపీ, కడప జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక రోడ్ మ్యాప్‌ను ప్రకటించనుంది. ఇందులో పరిశ్రమలు, వ్యవసాయం, ఉక్కు ఫ్యాక్టరీ వంటి అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు మహానాడు విజయవంతం కావడం ద్వారా టీడీపీ, కడప జిల్లాలో తన పునరుజ్జీవనాన్ని నిరూపించుకునే అవకాశం పొందుతుంది.టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు ఈ సంవత్సరం మే 27, 28, 29 తేదీల్లో కడప జిల్లాలో జరుగనుంది. ఈ మహానాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలో నిర్వహించడం రాజకీయంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.వేదిక మరియు తేదీలుమహానాడు కడప జిల్లా సీకే దిన్నె మండలం పబ్బాపురం గ్రామ సమీపంలో ఏర్పాటు చేయబడుతోంది అని అన్నారు మహానాడు మే 27న ప్రారంభమై మే 29న ముగుస్తుంది. మహానాడు చివరి రోజు, మే 29న, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు ఏర్పాట్లు మరియు కమిటీలు మహానాడు విజయవంతంగా నిర్వహించేందుకు టీడీపీ 19 కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ వంటి ప్రముఖ నేతలు కీలక బాధ్యతలు చేపట్టారు. కమిటీలు లాజిస్టిక్స్, భద్రత, ప్రచారం, సాంకేతిక ప్రమాణాలు, వసతి, ఆహారం తదితర విభాగాల్లో పనులు నిర్వహించనున్నాయి పాల్గొనేవారుమహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు పాల్గొననున్నారు అని అన్నారు మహానాడు మొదటి రోజు 40,000 మంది అతిథులు హాజరవుతారని అంచనా. మూడవ రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు . వసతి మరియు సదుపాయాలుమహానాడుకు వచ్చే అతిథుల కోసం వసతి ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని లాడ్జిలు, కళ్యాణ మండపాలు, స్కూళ్లలో వసతి ఏర్పాట్లు చేశారు. అతిథుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు,పార్టీ నాయకత్వ మార్పుమహానాడు సందర్భంగా పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్లు స్వీకరించనున్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. అలాగే, నారా లోకేష్‌కు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి మరింత కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది తీర్మానాలు మరియు ప్రణాళికలుమహానాడు సందర్భంగా టీడీపీ పలు తీర్మానాలను ఆమోదించనుంది. ఇందులో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు, వ్యవసాయం, ఉక్కు ఫ్యాక్టరీ వంటి అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు. కడప జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వంటి ప్రణాళికలను ప్రకటించనున్నారు. కడప జిల్లాలో మహానాడు నిర్వహించడం ద్వారా పార్టీ కార్యకర్తలకు నూతన ఉత్సాహం నింపుతుంది అని ఆమె అన్నారు.

## గండి క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. శనివారం కావడంతో ఉదయం నుంచే భక్తులు గండిక్షేత్రం కు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పాపాగ్ని నదిలో స్నానాలు చేసి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. కేసరి స్వామి, రాజా స్వామి, గోపాల్ స్వామి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని శనివారం గండిక్షేత్రం కు వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున గండిక్షేత్రం కు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య లు తెలిపారు.

## నూతన వధూవరుల జంటలను ఆశీర్వదించిన ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరు కాలేకపోవడంతో శనివారం వారి నివాసా లకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వి.రవి కిషోర్ నాయుడు, విజయ లక్ష్మీ దంపతుల కుమారుడు పవన్ సాయి కిషోర్ నాయుడు, లయ మాధురి లను, మారుతి హాల్ సమీపంలో ఉన్నరజినీ ఫాన్సీ స్టోర్ యజమాని సుంకు రజినీ కాంత్,సుంకు లక్ష్మీ కుమార్తె సాయి వెన్నెల , కాంబోజి హరి, దేవిల కుమారుడుకాంబోజి గంగా నిఖిల్ దంపతులను, నేడుజరగబోయే కావేటి గంగన్న కుమారుడు కే బాబు, మహాలక్ష్మి ల కుమార్తె మానస పెళ్ళి కుమారుడు మహేష్ లను ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు నూతన వధూవరులను అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంత రం వైకాపా సీనియర్ నాయుడు బంగారు అంగడి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా వారిని పలకరించారు. అంతకుముందుగా సాయి వెన్నెల ,గంగా నిఖిల్ లకు బుద్ధుని విగ్రహాన్ని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, గంగాధర్ రెడ్డి, పార్నపల్లె కిషోర్, కోడి రమణ, సోపాల వీర, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడు టిడిపి కి మరింత బలం - రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప గడపలో నిర్వహించబోయే మహానాడు కార్యక్రమం టిడిపి పార్టీ కి మరింత బలం చేకూరుతుందని, ఈ మహానాడు విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం మహానాడు కార్యక్రమ పనులను పరిశీలించారు. సభా ప్రాంగణంలోని వేదిక నిర్మాణం, పార్కింగ్, భద్రత, తాగునీటి సదుపాయాలు, తదితర ఏర్పాట్లను సమీక్షించారు. మహానాడు ప్రాంగణంలో ఉన్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీ.సి జనార్దన్ రెడ్డి ని, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ని, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కలిసి మహానాడు కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం మేదర రవికుమార్ మాట్లాడుతూ కడపలో జరిగే ఈ మహానాడు కార్యక్రమం తో టిడిపి పార్టీ కి మరింత బలం చేకూరుతుందని అన్నారు. ఈ మూడు రోజుల పాటు అనేక రాజకీయ తీర్మానాలు, ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చలు, నాయకుల ఉపన్యాసాలు జరగనున్నట్లు తెలిపారు. మహానాడు సందర్భంగా ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపర్చేలా టిడిపి నాయకత్వం పటిష్టమైన దిశానిర్దేశం ఇవ్వనుందని, ఈ యొక్క మహానాడు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ కోరారు.

## మహానాడును విజయవంతం చేయండి బద్వేల్ తెలుగుదేశం ఇంచార్జ్ రితీష్ రెడ్డి

ప్రజాభూమి,పోరుమామిళ్ల :





రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కడప జిల్లాలో మొట్టమొదటి సారిగా ప్రతిష్టాత్మకంగా జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని ఈనెల 27,28,29 మూడు రోజులపాటు విజయవంతం చేయాలని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జి రితిష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని సిసిఆర్ కన్వర్షన్ హాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం ఇన్చార్జి యువ నాయకుడు రితీష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితిష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో జగన్మోహన్ రెడ్డికి చుక్కలు కనపడేలా మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు నాయకులు అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు అనాలసిస్ కార్యక్రమం






ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో మార్కాపురం లో ఉన్న శాఖా గ్రంధాలయం ఆవరణలో స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ అనాలసిస్ కార్యక్రమాన్ని త్ఉచితముగా ట్రైనర్ సిహెచ్ తిరుపాలయ్య ద్వారా ఇవ్వబడింది ఈ కార్యక్రమానికి అతిధులుగా స్థానిక గ్రంథాలయం శ్రీ జీవి శివారెడ్డి లయన్స్ క్లబ్ కురిచేడు సెక్రటరీ శ్రీ రామకృష్ణ మార్కాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ టివి రామకృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా చేతివ్రత యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించి భవిష్యత్తులో వారికి కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ కావలసిన రెండు నోట్ పుస్తకములు పెన్సిల్ ఎరేజర్ షార్ప్నర్ బిస్కెట్లు చాక్లెట్లు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది ఈరోజు మరియు రేపు అందించే ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ వేసవి సెలవులను ఫలప్రదం చేసుకోవలసిందిగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు టివి రామకృష్ణారావు కోరడం జరిగింది

## విద్యుత్ షాక్ తో గేదెలు మృతి చెందిన ఘటనపై స్పందించిన బిజెపి ఇంచార్జ్

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం మండలంలోని చింతగుంట్ల గ్రామంలో ఇటీవల కాలంలో విద్యుత్ షాక్ తో 18 గేదెలు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో చింతకుంట్ల గ్రామం నందు ఈరోజు గేదెల యజమానులను బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చొరవతో మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఈ మరియు ఏఈ లతో మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపరిహారం వచ్చే విధంగా చేయాలని డిపార్ట్మెంట్ వారిని కోరారు. స్పందించిన అధికారులు ఎమ్మెల్యేతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని తెలిపారు

## నియోజకవర్గ మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా సిద్ధం కృష్ణవేణి నియామకం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాపు మహిళలను అన్ని విధాల అభివృద్ధి చేయుటకు మార్కాపురం నియోజకవర్గ మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విద్యావంతురాలు సిద్ధం కృష్ణవేణి ని రాష్ట్ర కాపునాడు అధ్యక్షులుపోగులమల్లికార్జున రావు, ప్రధాన కార్యదర్శి దాసరి పిచ్చయ్య నాయుడు, జిల్లా యూత్ అధ్యక్షులు బండారు సురేష్ తో చర్చించిన అనంతరం సిద్ధం కృష్ణవేణి ని నియమించినట్లు జిల్లా మహిళా కాపునాడు అధ్యక్షురాలు మంచాల కవిత తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో మహిళ కాపునాడు అధ్యక్షురాలిని నియమించే ప్రక్రియ ప్రారంభించామని, అంతేకాకుండా నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో కాపునాడు సమావేశాలు నిర్వహించి కాపునాడు సోదరిమణులను కలుపుకొని ముందుకు వెళ్తామని తెలియజేశారు.త్వరలోనే నియోజకవర్గములోనీ కాపు మహిళలను ఒక వ్యవస్థగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో ముందుకు రావాలని కృష్ణవేణి తెలియజేశారు.

## కృష్ణాపురం టిడిపి కార్యకర్త నాగేంద్రబాబు రోడ్డు ప్రమాదంలో మృతి..!

### నాగేంద్రబాబు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన యువ నాయకుడు పులివర్తి వినీల్ బాబు..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగేంద్రబాబు వ్యక్తిగత పనుల నిమిత్తం తిరుపతిలోని గరుడ ఫ్లైఓవర్ పై వెళుతూ స్కూటర్ అదుపుతప్పి కింద పడడంతో నాగేంద్రబాబు మృతి చెందాడు. నాగేంద్రబాబు మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు, యువ నాయకుడు పులివర్తి వినీల్ బాబు వారితో కలిసి నాగేంద్రబాబు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. వీరి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, స్థానిక నాయకులు అందు బాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుచే సి ఎం ఆర్ ఎఫ్ చెక్ పంపిణీ ..!

ప్రజాభూమి,చంద్రగిరి: (తిరుపతి)

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను బాధితునికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం తన కార్యాలయంలో అందించారు. ఐదవ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కు చెందిన మోహన్ కృష్ణా లివర్ ట్రాన్స్ ఫ్లాంటేషన్ చేయించుకున్నారు. మధ్యతరగతికి చెందిన మోహన్ కృష్ణా అంత ఆర్థిక భారం మోయలేక సిఎంఆర్ ఎఫ్ కు ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోగా ఏడు లక్షల రూపాయలు మంజూరైయ్యాయి. ఆ చెక్ ను బాధితుడు మోహన్ కృష్ణాకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐదవ డివిజన్ అధ్యక్షులు పురుసోత్తం తదితరులు పాల్గొన్నారు.



## తుడా అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దాం. - చైర్మన్ సి.దివాకర్ రెడ్డి

ప్రజా భూమి,తిరుపతి




తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దామని తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో పరిచయ సమావేశం నిర్వహించారు. తుడా పరిధిలో అభివృద్ధి పనులు, ఆయా విభాగాల అధికారుల విధులు తదితరాలను ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తుడా పరిధిలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. తుడా పరిధిలో జరిగే అన్ని అభివృద్ధి పనులు, లే అవుట్ల ఏర్పాటు పారదర్శకంగా జరిగేలా అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. తుడా నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. తుడా లో జరుగుతున్న అభివృద్ధి ఇతర సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అందరూ పనిచేయాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న లే అవుట్లలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బందికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అందరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, ఉద్యానవన శాఖాధికారి మాలతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి



యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షల కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది ఆదివారం నగరంలోని 13 కేంద్రాల్లో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలు జరగనున్నాయి అన్నారు. ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ లో జరుగుతాయని అన్నారు. ఉ. 9.30 నుండి ఉ 11.30, వరకు మరియు మ. 2.30 నుండి మ 4.30 వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా సంతోషంగా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్,గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు ఉన్నారు.

## గోవింద ధామంను సందర్శించిన ఇటుక బట్టీల అసోసియేషన్ అధ్యక్షుడు కే వీ చౌదరి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరిలో గోవింద ధామం ను ఇటుక బట్టీల అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి. చౌదరిఇటుక బట్టీల యజమానులతో కలిసిసందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మా తరపున ప్రతి ఇటుక బట్టీల యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి గోవింద ధామం నిర్మాణంలో భాగస్వామ్యం అవుతూ , తమవంతు సహాయ , సహకారాలు అందిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు కె. వి. చౌదరి, కత్తి సుధాకర్ తెలిపారు.గోవింద ధామంకు ఇటుకలు సరఫరా చేస్తామని ముందుకు వచ్చిన ఇటుక బట్టీల అసోసియేషన్ కు ఎమ్మెల్యే పులివర్తి నాని , గోవింద ధామం కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి మరియు కమిటీ సభ్యులుఇటుక బట్టీల అసోసియేషన్ కు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాగరాజు నాయుడు,ఓంకార్ భరత్ రాజ్,జనార్ధన రెడ్డి,విశ్వనాథ్,ప్రకాష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై ప్రమాదం.. చలించిన చెవిరెడ్డి తనయుడు..-గాయపడ్డ మహిళలకు సాయం.. చికిత్సకు తరలింపు

ప్రజాభూమి, చంద్రగిరి





నడిరోడ్డుపై అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది.. కళ్ల ముందు రక్త గాయాలతో పడున్న మహిళను చూసిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చలించిపోయారు. అటుగా వచ్చిన ఆయన తన కారు నిలిపి గాయపడ్డ మహిళకు సాయం చేసి ఆటోలో ఆసుపత్రికి పంపించారు. భాకరాపేట – ఎర్రావారిపాళెం మార్గంలో వంద మీటర్ల దూరంలో ఆటోలో వెళుతున్న మహిళ హఠాత్తుగా కింద పడటంతో తలకు రక్తగాయమైంది. ఆటో వెనుకనే కారులో వస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆమెకు సాయం చేస్తూ తన వెంట వచ్చిన పార్టీ లీడర్లను తోడు పెట్టి ఆటోలో ఆసుపత్రికి పంపించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్న వయస్సులో పెద్ద మనస్సు చూపిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని స్థానికులు అభినందించారు.

## పోటాపోటీగా సిపిఎల్ సీజన్ వన్ ..!ఆదిత్య లెవన్స్ పై రాయల్ చాలెంజ్ విజయం

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి):







ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్) మ్యాచ్ లు పోటాపోటీగా జరుగుతున్నాయి. సిపిఎల్ సీజన్-1లో భాగంగా శనివారం ఉదయం రాయల్ చాలెంజ్ తిరుచానూరు వర్సెస్ ఆదిత్య లెవన్స్ జట్లు పోటీపడ్డాయి.మొదట బ్యాటింగ్ కు దిగిన ఆదిత్య లెవన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. బ్యాటింగ్లో అభిషేక్ 57 బంతుల్లో 8ఫోర్లు,6 సిక్సర్లతో 91 పరుగులు చేసారు.173 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజ్ తిరుచానూరు జట్టు 18.1 ఓవర్లలో 175/5 పరుగులు చేసి విజయం సాధించింది.బ్యాటింగ్ లో ఓపెనింగ్ బ్యాట్స్మెన్ శశాంక్ శ్రీనివాస్ కేవలం 19 బంతుల్లో 5 సిక్సులు,5 ఫోర్లతో 56 పరుగులు చేసి జట్టుకు శుభారంభం అందించారు.మరో ఓపెనగా దిగిన కెప్టెన్ జ్ఞానేశ్వర్ 10 ఫోర్లతో56(46) పరుగులతో రాణించారు.ఓపెనర్స్ ఇద్దరు విజృంభించి ఆడడంతో రాయల్ చాలెంజ్ జట్టు ఆదిత్య జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కేవలం 19 బంతుల్లో 56 పరుగులు చేసిన శశాంక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నారు.

స్పోర్టర్ వారియర్స్ పై హైపీరియన్ జట్టు విజయం

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లో హైపిరియన్ జట్టు స్పోర్టర్ వారియర్స్ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ కు దిగిన స్పోర్టర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. బ్యాటింగ్ లో మీనా రాహుల్ 42, మనోజ్ సాయి 41 పరుగులతో రాణించారు. బౌలింగ్ లో మహమ్మద్,సయ్యద్ అఖిల్ రెండు వికెట్లు తీసుకున్నారు.172 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హైపిరియన్ జట్టు కేవలం 15.5 ఓవర్లలో 173/4 పరుగులతో విజయం సాధించింది. బ్యాటింగ్ లో తేజ రెడ్డి 40(25), హర్ష రెడ్డి 54(29) పరుగులతో రాణించారు.ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్న హర్షా రెడ్డికి సిడిసిఏ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెడిగో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాజిత్ దంపతులు,సిడిసిఏ ఉపాధ్యక్షులు మురళి యాదవ్ లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) తో కలిసి తదితరులు నగదు, మెమొంటోను అందజేశారు.

## శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ - టిటిడి ఈవో జె. శ్యామల రావు..!

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుమల):






రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను టిటిడి ఈవో జె. శ్యామల రావు ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో శనివారం 14 దేశాలకు చెందిన వివిధ రంగాల ఎన్.ఆర్.ఐ నిపులతో వర్చువల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులకు స్వచ్ఛందంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పలు రాష్ట్రాలనుంచి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి చక్కటి సేవలు అందిస్తున్నారని, త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలలో నిపుణులైన ఎన్.ఆర్.ఐలు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. టిటిడిలోని వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా శ్రీవారి సేవకులు అందిస్తున్నారని, వారి సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇప్పటికేఅమెరికా తదితరదేశాలలో శ్రీనివాస కల్యాణాలు విరివిగా నిర్వహించేందుకు వారుసహకరిస్తున్నారని ,తాజాగా శ్రీవారి సేవలో తీసుకువస్తున్న సంస్కరణల మూలంగా వైద్యం, ఐటీ, ఇంజనీరింగ్, ప్లానింగ్, వాటర్ మేనేజ్మెంట్,ఫుడ్ టెక్నాలజీ,ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలలో సేవలు అందించేందుకు ఎన్.ఆర్.ఐలు ముందుకు వస్తున్నారన్నారు.ఎన్.ఆర్.ఐ ల నైపుణ్యం ఆధారంగా వారి సేవలను టిటిడిలో అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులనుఆదేశించారు వైద్య రంగానికి చెందిన వివిధ విభాగాలవైద్యులతోపాటు వివిధ రంగాల నిపుణులు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని ఈవో తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ లు టిటిడిశ్రీవారి సేవకుల సేవలను విశ్వవ్యాప్తం చేసేందుకు ముందుకు రావడంపై ఈ అవకాశం తమకు స్వామి. వారు కల్పించిన మహద్భాగ్యం అని హర్షం వ్యక్తంచేశారు.ఈసమావేశంలోజర్మనీ –సూర్యప్రకాశ్, డా. శివశంకర్, ఐర్లాండ్ – సంతోష్ పల్లె, రమేశ్ గుమ్మడవల్లి, యూకె – లోకనాథం, విజయ్ కుమార్, అరుణ్ ముమ్మలనేని, శివరామ్ రెడ్డి, రీతు, నెదర్లాండ్ – శివరామ్, ఫ్రాన్స్ – కన్నెవిరనె, పోలెండ్ ఐర్లాండ్ నుండి సంతోష్ – చంద్ర అక్కల, స్వీడన్ – రమణకుమార్ రంగా, స్విట్జర్లాండ్ – అమర్ కవి, అమెరికా – రఘువీర్ బండార్, హర్షిత,యు.ఎస్.ఎ,– అమరనాథ్, డెన్మార్క్ ,– రామ్ దాస్, మారిషష్ , శ్రీలంక – నుండి విక్కీ తురాయ్యా , దుబాయ్ నుండి – విక్రమ్, యూకే నుండి డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. టిటిడి నుండి అడిషనల్ ఈఓ వెంకయ్యచౌదరి, సిఈ టి వి సత్యనారాయణ, ఎఫ్.ఎ అండ్ సీఏవో ఓ. బాలాజీ, శేషా రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ జీఎం, సీఎంవో నర్మద తదితరులు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677